రిపోర్టర్లు కావలెను
తొలి సమయం
తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.
తెలుగు రాష్ట్రాలలో సంచలనాలు సృష్టిస్తున్న 'తొలి సమయం' మీకు సరైన వేదిక.. అన్ని జిల్లాల, మండలాల మరియు నియోజకవర్గాల పరిధిలో పనిచేసేందుకు అవకాశం కల్పిస్తోంది. రిపోర్టర్లు కావాలి.
ఇంకెందుకు ఆలస్యం...
9000689544, 7569944360 నంబర్లకు వాట్సాప్‌లో మీ బయోడేటాను పంపండి.



దిన పత్రిక
# తొలి సమయం
వాస్తవమే గమ్యం! గమనం!!

సంపుటి : 02 సంచిక : 320 సోమవారం 08-12-2025 ఎడిటర్ వేముల అయోధ్య రాములు పేజీలు : 6 వెల : 5/-


# నిన్నటి వరకు ఒక లెక్క...
# గ్లోబల్ సమ్మిట్ తర్వాత మరో లెక్క

సోమవారం నుంచి రెండు రోజుల పాటు జరగనున్న ప్రతిష్ఠాత్మక 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్'కు హైదరాబాద్ నగరం సర్వాంగ సుందరంగా ముస్తాబవుతోంది. ఫ్యూచర్ సిటీ వేదికగా జరిగే ఈ సదస్సు కోసం దేశ, విదేశాల నుంచి ప్రతినిధులు తరలివస్తుండటంతో నగరం ఆధునిక హంగులను సంతరించుకుంది. ఈ కీలక తరుణంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 'ఎక్స్' వేదికగా ప్రజలకు హృదయపూర్వక సందేశాన్ని అందించారు. తెలంగాణ ప్రగతి ప్రస్థానాన్ని వివరిస్తూ, భవిష్యత్ కార్యాచరణపై స్పష్టతనిచ్చారు.



- సీఎం రేవంత్ రెడ్డి
- కాంగ్రెస్ ప్రభుత్వ రెండేళ్ల పాలన పూర్తి సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి సందేశం
- హైదరాబాద్‌లో జరగనున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌కు సర్వం సిద్ధం

."జాతి కోసం... జనహితం కోసం... గొప్ప కలలు కనాలంటే ధైర్యం ఉండాలి... గొప్ప కార్యాలు చేయాలంటే మహా సంకల్పం కావాలి" అంటూ తన సందేశాన్ని ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి, గత రెండేళ్లుగా అహర్నిశలు శ్రమించి తెలంగాణను ప్రగతి శిఖరాలపై నిలబెట్టేందుకు తపించానని పేర్కొన్నారు. గత పాలకుల నిర్లక్ష్యంతో శిథిలమైన వ్యవస్థలను సరిదిద్ది, నిరుద్యోగ యువతకు కొలువుల జాతరతో కొత్త భరోసా కల్పించామని తెలిపారు. రుణభారంతో కుంగిపోయిన రైతులకు అండగా నిలిచి దేశానికే ఆదర్శంగా నిలిచామని గుర్తుచేశారు. ఆడబిడ్డల ఆకాంక్షలకు ఆర్థికంగా చేయూతనివ్వడంతో పాటు, కేవలం కొద్దిమందికే పరిమితమైన వ్యాపార రంగాన్ని బలోపేతం చేశామని వివరించారు. సామాజిక న్యాయం తమ ప్రభుత్వ ప్రాధాన్యత అని స్పష్టం చేస్తూ, బలహీన వర్గాల వందేళ్ల ఆకాంక్ష అయిన కులగణన చేపట్టామని, మాదిగ సోదరుల దశాబ్దాల ఉద్యమానికి ఎస్సీ వర్గీకరణ ద్వారా న్యాయం చేశామని తెలిపారు. విద్యను బతుకుదెరువుకు

మిగతా 2లో



## గోవా నైట్‌క్లబ్‌లో ఘోర అగ్నిప్రమాదం, 25 మంది మృతి

- అక్రమ నిర్మాణం, ఇరుకైన దారులే ప్రమాదానికి కారణమా?
- ఘటనా స్థలానికి ఆలస్యంగా చేరుకున్న అగ్నిమాపక శకటాలు
- గతంలోనే కూల్చివేత నోటీసులు జారీ చేసిన పంచాయతీ

గోవాలోని ఓ నైట్‌క్లబ్‌లో జరిగిన ఘోర అగ్నిప్రమాదంలో 25 మంది సజీవ దహనమయ్యారు. మరో ఆరుగురు తీవ్రంగా గాయపడ్డారు. అయితే, ఈ ఘోర విషాదానికి క్లబ్ యాజమాన్యం నిర్లక్ష్యం, అక్రమ నిర్మాణం, ఇరుకైన దారులే ప్రధాన కారణాలుగా తెలుస్తోంది. పంచాయతీ అధికారులు గతంలోనే కూల్చివేత నోటీసులు ఇచ్చినా, వాటిని బేఖాతరు చేసి క్లబ్ నిర్వహించడమే మరణాల తీవ్రతకు దారితీసిందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. పనాజీకి 25 కిలోమీటర్ల దూరంలోని అర్పొర గ్రామంలో ఉన్న 'బిర్చ్ బై రోమియో లేన్' నైట్‌క్లబ్‌లో శనివారం తెల్లవారుజామున 1 గంట సమయంలో ఈ ప్రమాదం జరిగింది. 'బాలీవుడ్ బ్యాంగర్ నైట్' జరుగుతున్న సమయంలో సుమారు 100 మంది క్లబ్‌లో ఉన్నారు. డ్యాన్స్ ఫ్లోర్‌లో అకస్మాత్తుగా మంటలు చెలరేగడంతో తీవ్ర గందరగోళం నెలకొంది. కొందరు బయటకు పరుగులు తీయగా, ప్రాణాలు కాపాడుకునేందుకు మరికొందరు కింద ఉన్న వంటగదిలోకి వెళ్లారు. కానీ అదే వారికి మృత్యుద్వారంగా మారింది. దట్టమైన పొగ కమ్ముకోవడంతో ఊపిరాడక క్లబ్ సిబ్బందితో

మిగతా 2లో



## గోవా నైట్ క్లబ్ దుర్ఘటన నేరపూరిత వైఫల్యం- సీఎం రాజీనామా చేయాలి : రాహుల్ గాంధీ

గోవా నైట్ క్లబ్ అగ్నిప్రమాద బాధితులకు ఆ రాష్ట్ర ప్రభుత్వం పరిహారం ప్రకటించింది. మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున, గాయపడిన వారికి రూ.50 వేల చొప్పున పరిహారాన్ని ప్రకటిస్తూ సీఎం ప్రమోద్ కుమార్ సావంత్ నిర్ణయం తీసుకున్నారు. ఈ కేసులో భాగంగా గోవా నైట్ క్లబ్ చీఫ్ జనరల్ మేనేజర్‌తో పాటు ముగ్గురు సిబ్బందిని అరెస్ట్ చేసినట్లు తెలిపారు. ఈ ఘటనపై మెజిస్ట్రీరియల్ దర్యాప్తునకు ఇప్పటికే సీఎం ప్రమోద్ సావంత్ ఆదేశాలు జారీ చేశారు. గోవా ప్రమాద ఘటనపై దర్యాప్తునకు కమిటీని నియమించింది ప్రభుత్వం. వారంలోగా సమగ్ర నివేదక సమర్పించాలని అదేశించింది.అగ్నిప్రమాదం జరిగిన 'బర్చ్ బై రోమియో లేన్' నైట్ క్లబ్ యజమానులు సౌరవ్ లూథ్రా, గౌరవ్ లూథ్రాలపై పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఇంకా అర్పోరా - నాగావ్ గ్రామపంచాయతీ సర్పంచ్ రోషన్ రెడ్కర్‌లను అదుపులోకి తీసుకున్నారు. ఈ నైట్ క్లబ్ ఉన్న ప్రాంగణంలో వ్యాపారం చేసుకునేందుకు సర్పంచ్ రోషన్ రెడ్కర్ 2013లో లైసెన్సును మంజూరు చేశారని అధికార వర్గాలు తెలిపాయి.
మరోవైపు నైట్ క్లబ్ ప్రమాద ఘటనకు బాధ్యత వహిస్తూ గోవా సీఎం ప్రమోద్ సావంత్ రాజీనామా చేయాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేసింది. గోవాలోని 'బర్చ్ బై రోమియో లేన్' నైట్ క్లబ్‌లో జరిగిన దుర్ఘటన ఒక ప్రమాదం మాత్రమే కాదని, దాని భద్రత, నిర్వహణ విషయంలో నేరపూరిత వైఫల్యం జరిగిందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విమర్శించారు. దీనిపై పారదర్శకమైన దర్యాప్తు చేయించి, బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. మళ్లీ ఇలాంటి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. ఈమేరకు ఆయన 'ఎక్స్' వేదికగా ట్వీట్ చేశారు. నైట్ క్లబ్ విషాదం గురించి తెలిసి తాను తీవ్ర ఆవేదనకు లోనయ్యానని రాహుల్ తెలిపారు. ఈ ఘటనలో

మిగతా 2లో

# సరిహద్దులకు కనెక్టివిటీ పెరగడంతోనే ఆపరేషన్ సిందూర్ విజయం



ఆపరేషన్ సిందూర్ సమయంలో సైనికదళాలు ఎంతో చేయగలిగేవని కానీ సంయమనం పాటించి నిర్దేశిత లక్ష్యసాధన కోసం ప్రతిస్పదించినట్లు రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ తెలిపారు. కేంద్రపాలిత ప్రాంతం లేహ్ లో బోర్డర్ రోడ్స్ ఆర్గనైజేషన్-%దీ=ూ% కొత్తగా పూర్తి చేసిన 125 ప్రాజెక్టులకు ఆయన ప్రారంభోత్సవం చేశారు. సరిహద్దు ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలను బలోపేతం చేయాలన్న ప్రభుత్వ నిబద్ధతకు ఈ ప్రాజెక్టులు నిదర్శనమన్నారు. సరిహద్దు ప్రాంతాల రోడ్లు జాతీయ భద్రతకు జీవనధారలని రక్షణమంత్రి అభివర్ణించారు. సరిహద్దు ప్రాంతాల్లో రికార్డ్ సమయంలో పూర్తిచేసిన ఈ ప్రాజెక్టులు, వికసిత్ భారత్ సంకల్పానికి, సరిహద్దుల్లో మౌలిక సదుపాయాలను బలోపేతం చేయటానికి ప్రభుత్వం కట్టుబడి ఉందనటానికి నిదర్శనమన్నారు. సరిహద్దు ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయటం వల్లనే ఆపరేషన్ సిందూర్ విజయవంతమైనట్లు రక్షణ మంత్రి రాజ్ నాథ్

మిగతా 2లో

## కేసీఆర్ పోయి రేవంత్ వచ్చారంతే... అందులో మాత్రం మార్పేమీ లేదు: కిషన్ రెడ్డి



- ఇందిరా పార్క్ వద్ద బీజేపీ ఆధ్వర్యంలో మహాధర్నా
- కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండూ కుటుంబ, అవినీతి పార్టీలేనన్న కిషన్ రెడ్డి

మిగతా 2లో



## డిసెంబరు 9న 'విజయ్ దివస్'... రాష్ట్రవ్యాప్త సంబరాలకు పిలుపునిచ్చిన కేటీఆర్

- కేసీఆర్ దీక్ష ఫలితంగా వచ్చిన విజయాన్ని స్మరించుకోవాలని కేటీఆర్ సూచన
- ప్రతి నియోజకవర్గంలో సంబరాలు నిర్వహించాలని పార్టీ శ్రేణులకు ఆదేశం



## స్పీకర్‌కు హరీశ్ రావు ఘాటు లేఖ... ఫిరాయింపు ఎమ్మెల్యేల అంశంపై ఫైర్

- స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు లేఖ
- శాసనసభలో తీవ్రమైన లోపాలున్నాయని ఆరోపణ
- ఫిరాయించిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటులో జాప్యంపై తీవ్ర ఆగ్రహం
- సభా కమిటీలు, డిప్యూటీ స్పీకర్ నియామకాలు చేపట్టలేదని విమర్శ
- తక్షణమే 8 అంశాలపై చర్యలు

మిగతా 2లో

# నిన్నటి వరకు ఒక లెక్క...

# గ్లోబల్ సమ్మిట్ తర్వాత మరో లెక్క: సీఎం రేవంత్

బ్రహ్మాస్త్రంగా భావించి, 'యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ మోడల్ స్కూళ్ల' నిర్మాణానికి పునాదులు వేశామని, స్కిల్ యూనివర్సిటీ, స్పోర్ట్స్ యూనివర్సిటీలకు శ్రీకారం చుట్టామని పేర్కొన్నారు. స్వేచ్ఛ, సామాజిక న్యాయం, సమానత్వం అనే మూల సిద్ధాంతాలతో ముందుకు సాగుతూ, ప్రజాకవి అందెశ్రీ రచించిన 'జయ జయహే తెలంగాణ' గీతానికి రాష్ట్ర అధికారిక గీతంగా గుర్తింపునిచ్చామని చెప్పారు. ఈ రెండేళ్లలో అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రస్తావిస్తూ, సన్నబియ్యం, ఇందిరమ్మ ఇళ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.500కే గ్యాస్ సిలిండర్, సన్నధాన్యాలకు రూ.500 బోనస్, కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులుగా మార్చే పథకాలు తమ పాలనకు నిదర్శనాలని అన్నారు. కేవలం నేటి అవసరాలు తీర్చడమే కాకుండా, 2047 నాటికి స్వతంత్ర భారతావని వందేళ్ల మైలురాయికి చేరేనాటికి తెలంగాణ ఎలా ఉండాలనే దానిపై లోతైన అధ్యయనంతో ఒక మార్గదర్శక పత్రాన్ని సిద్ధం చేశామని వెల్లడించారు. "గత పాలకులు కలలో కూడా ఊహించని విజన్‌కు ప్రాణం పోసి, చ%వశ్రీఖఅస్త్రుఖఉ=అంఆఅస్త్ర% ప్రణాళికలతో ప్రపంచ వేదికపై రీసౌండ్ చేయడానికి సిద్ధమయ్యాం. నిన్నటి వరకు ఒక లెక్క... రేపటి గ్లోబల్ సమ్మిట్ తర్వాత మరో లెక్క" అని సీఎం తన పోస్ట్‌లో పేర్కొన్నారు. రాష్ట్రంలోని నాలుగు కోట్ల ప్రజలు ఇచ్చిన ఓటు, వారి ఆశీర్వాదాలే తనకు ధైర్యాన్ని, సంకల్పాన్ని ఇచ్చాయని, వారి ప్రేమాభిమానాలే తనకు సర్వస్వమని తెలిపారు. "తెలంగాణ నాకు తోడుగా ఉన్నంత వరకు... ఈ గొంతులో ఊపిరి ఉన్నంత వరకు... '%ఎజుూాచీ+ూచీూ =×ూ×చీ+%'కు తిరుగు లేదు" అని తన సందేశాన్ని ముగించారు.రాష్ట్ర ప్రజలకు ప్రజాపాలన రెండేళ్ల విజయోత్సవ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. రెండేళ్ల క్రితం నిండు మనస్సుతో కాంగ్రెస్‌ను ఆశీర్వదించారన్న సీఎం అహర్నిశలూ శ్రమించి రాష్ట్రాన్ని శిఖరాగ్రాన నిలిపేందుకు శ్రమించానని పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదికగా పోస్టు చేశారు. గతపాలనలో కొనఊపిరితో ఉన్న యువతకు ఉద్యోగాలతో కొత్త ఊపిరి పోశామన్నారు. స్కిల్ యూనివర్సిటీ, స్పోర్ట్స్ యూనివర్సిటీకి శ్రీకారం చుట్టామని పునరుద్ఘాటించారు. రుణమాఫీతో రైతుకు అండగా నిలిచి దేశానికే ఆదర్శంగా నిలిపామని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

ఆ పథకాలన్నీ సంక్షేమ చరిత్రకు సాక్ష్యాలు : స్త్రీలకు ఆర్థికమద్దతు ఇచ్చి వ్యాపార రంగంలో నిలిపామని పేర్కొన్నారు. కులసర్వేతో బలహీన వర్గాల వందేళ్ల ఆకాంక్షలను నెరవేర్చినట్లుగా సీఎం రేవంత్ రెడ్డి ఎక్స్‌లో పేర్కొన్నారు. 2047 నాటికి తెలంగాణ ఎలా ఉండాలో మార్గదర్శకపత్రం సిద్ధం చేశామన్నారు. భారత గ్రోత్ ఇంజిన్‌గా తెలంగాణను మార్చేందుకు సర్వం సిద్ధం చేసినట్లుగా వివరించారు. భారత్ ఫ్యూచర్ సిటీ రేపటి తెలంగాణ ప్రగతికి వేగుచుక్క అని రేవంత్ రెడ్డి అభివర్ణించారు. సన్నబియ్యం, ఇందిరమ్మ ఇళ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఆడబిడ్డలకు ఉచిత బస్సు పథకం, రూ.500 కే గ్యాస్, సన్న ధాన్యానికి రూ.500 బోనస్, కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులను చేసే గొప్ప పథకాలన్నీ ఈ రెండేళ్ల సంక్షేమ చరిత్రకు సాక్ష్యాలని రేవంత్ రెడ్డి అన్నారు.

"జాతి కోసం, ప్రజాహితం కోసం, గొప్ప కలలు కనాలంటే చాలా ధైర్యం ఉండాలి. గొప్ప కార్యాలను చేసేందుకు, మహా సంకల్పం కావాలి. సరిగ్గా రెండు సంవత్సరాల క్రితం నాకు ఆ ధైర్యాన్ని ఇచ్చి తమ ఓటుతో గెలుపు సంకల్పాన్ని ఇచ్చి నిండు మనస్సుతో ఆశీర్వదించినటువంటి తెలంగాణ నాలుగు కోట్ల ప్రజలకు హృదయపూర్వక ధన్యవాదాలు. ఈ రెండేళ్ల ప్రస్థానంలో అహర్నిశలూ అవనిపై తెలంగాణ రాష్ట్రాన్ని శిఖరాగ్రాన నిలిపేందుకు తపనతో శ్రమించాను. గత పాలన శిథిలాల కింద కొనఊపిరితో కొట్టుమిట్టాడుతున్న నవతరానికి కొలువుల జాతరతో కొత్త ఊపిరిని పోశాం. రుణభారంతో వెన్ను విరిగిన రైతన్నకు దన్నుగా నిలిచి దేశానికే ఆదర్శంగా నిలిపాం." – సీఎం రేవంత్ రెడ్డి ట్వీట్

ఇప్పటి వరకు ఒక లెక్క రేపటి తర్వాత మరోలెక్క : స్వతంత్ర భారత ప్రయాణం వందేళ్ల మైలురాయికి చేరే సందర్భం 2047 నాటికి మన తెలంగాణ ఎట్లుండాలి? ఎక్కడ ఉండాలనే విషయాలపై లోతైన మథనంతో మార్గదర్శక పత్రం సిద్ధం చేశామని రేవంత్ రెడ్డి ఎక్స్‌లో పేర్కొన్నారు. గత పాలకులు కలలో కూడా ఊహించని విజన్‌కు తాము ప్రాణం పోశామన్నారు. ప్రపంచ వేదిక పై తెలంగాణ రైజింగ్ రీ సౌండ్ చేసేలా ప్రణాళికలను సిద్ధం చేసినట్లుగా ఆయన ఎక్స్‌లో తెలిపారు. భారత దేశ గ్రోత్ ఇంజిన్ గా తెలంగాణను మార్చడానికి సర్వం సిద్ధం చేశామన్నారు.భారత్ ఫ్యూచర్ సిటీ రేపటి తెలంగాణ ప్రగతికి వేగుచుక్క అని రేవంత్ రెడ్డి అభివర్ణించారు. నిన్నటి వరకు ఒక లెక్క రేపటి "తెలంగాణ గ్లోబల్ సమ్మిట్" తర్వాత మరో లెక్క అని వ్యాఖ్యానించారు. నిన్న, నేడు, రేపు మీ ఆశీర్వాదమే నా ఆయుధని ప్రజలనుద్దేశించి అన్నారు. ప్రజల ప్రేమాభిమానాలే తనకు సర్వం మీ సహకారమే నాకు సమస్తమని రేవంత్ పేర్కొన్నారు. తెలంగాణ నాకు తోడుగా ఉన్నంత వరకు ఈ గొంతులో ఊపిరి ఉన్నంత వరకు తెలంగాణ రైజింగ్‌కు తిరుగు లేదన్న ఆయన అందరికి ప్రజా పాలన రెండేళ్ల విజయోత్సవ శుభాకాంక్షలను తెలియజేశారు.

# గోవా నైట్‌క్లబ్‌లో ఘోర అగ్నిప్రమాదం, 25 మంది మృతి

పాటు పర్యాటకులు అక్కడే ప్రాణాలు విడిచారు.

ఇరుకైన దారి, తాటాకులతో నిర్మాణాలు..!

ఈ క్లబ్‌కు వెళ్లే దారి చాలా ఇరుకుగా ఉండటంతో అగ్నిమాపక శకటాలు ఘటనా స్థలానికి సుమారు 400 మీటర్ల దూరంలోనే నిలిచిపోయాయి. దీంతో సహాయక చర్యలు ఆలస్యమయ్యాయని ఫైర్ ఆఫీసర్ ఒకరు తెలిపారు. తాత్కాలికంగా తాటాకులతో నిర్మించిన కట్టడాలు ఉండటంతో మంటలు వేగంగా వ్యాపించాయని హైదరాబాద్‌కు చెందిన ప్రత్యక్ష సాక్షి ఫాతిమా షేక్ తెలిపారు. మరోవైపు, ఈ క్లబ్ నిర్మాణం పూర్తిగా అక్రమమని, భాగస్వాముల మధ్య వివాదాలు కూడా ఉన్నాయని అర్పొర–నగోవా సర్పంచ్ రోషన్ రెడ్కర్ వెల్లడించారు. తాము కూల్చివేత నోటీసులు జారీ చేసినా, పంచాయతీ డైరెక్టరేట్ అధికారులు ఆ చర్యలను నిలిపివేశారని ఆయన పేర్కొన్నారు.ఈ ఘటనపై ప్రధాని నరేంద్ర మోదీ, గోవా ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. గోవాకు ఇది అత్యంత బాధాకరమైన రోజని పేర్కొన్న సీఎం ప్రమోద్ సావంత్, ఘటనపై విచారణకు ఆదేశించారు. మృతుల్లో పర్యాటకులు, క్లబ్ సిబ్బంది ఉండగా, కొన్ని మృతదేహాలను ఇంకా గుర్తించాల్సి ఉంది.

# సరిహద్దులకు కనెక్టివిటీ పెరగడంతోనే ఆపరేషన్ సిందూర్ విజయం : రాజ్‌నాథ్

తెలిపారు."కొన్ని నెలల క్రితం ముందు పహల్గాం ఉగ్రదాడికి జవాబు ఇచ్చేందుకు మన సైనిక బలగాలు ప్రభావవంతంగా ఆపరేషన్ సిందూర్ నిర్వహించాయి. ఈ విషయం ప్రపంచానికి తెలుసు. ఇంకా ఎంతో చేయొచ్చు. కానీ మన సేనలు పరాక్రమాన్ని చూపించటంతోపాటు ప్రత్యర్థికి భయాన్ని పరిచయం చేస్తూ ఎంత అవసరమో అంత చేశాయి. కనెక్టివిటీ పెరగటం, సైనికదళాలను సరైన సమయానికి రవాణా చేయటం వల్లనే అంతపెద్ద ఆపరేషన్ సాధ్యమైంది. సరిహద్దు ప్రాంతాలతో కనెక్టివిటీ పెరగటం వల్ల ఆపరేషన్ సిందూర్‌కు చరిత్రాత్మక విజయం లభించింది. ఆపరేషన్ సిందూర్ సందర్భంగా సైనికదళాలు, పాలనా యంత్రాంగంతో సరిహద్దు ప్రాంతాల ప్రజల సమన్వయాన్ని చూసే అవకాశం లభించింది. అది అపూర్వం."

సరిహద్దు మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడంలో కేంద్ర ప్రభుత్వం ఎటువంటి రాజీ పడటం లేదని రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు. సుమారు రూ.5,000 కోట్లు వెచ్చించిన ఈ ప్రాజెక్టులు సరిహద్దు రక్షణ, కనెక్టివిటీని బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషిస్తాయని రాజ్‌నాథ్ ఉద్ఘాటించారు. ఈ ప్రాజెక్టులు సైనికులు, బీఆర్‌ఓ సిబ్బంది అసాధారణ ధైర్యానికి, అంకితభావానికి నివాళి అని కొనియాడారు. కఠినమైన వాతావరణంలోనూ, ఏ పరిస్థితుల్లోనైనా దేశం కోసం నిరంతరం కష్టపడే మన సైనికులు, బీఆర్‌ఓ ఉద్యోగుల ఆత్మ స్థైర్యమే భారత్‌ను కొత్త శిఖరాలకు చేరుస్తోందన్నారు. ఒకేసారి 125 ప్రాజెక్టులను ప్రారంభించడం ఎప్పుడూ జరగని చారిత్రక మైలురాయి అని ఆయన చెప్పారు. ఈ ఏడాది మే నెలలో 50 ప్రాజెక్టులు అంకితం చేసిన సందర్భాన్ని గుర్తుచేసుకున్న రాజ్‌నాథ్, ఇప్పుడు ఆ సంతోషం రెట్టింపు అయ్యిందని వివరించారు. వికసిత్ భారత్ నిర్మాణంలో ఈ ప్రాజెక్టులు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు.

ఇది ఓ ఇంజినీరింగ్ అద్భుతం

ఈ 125 ప్రాజెక్టుల్లో ప్రత్యేకంగా లద్దాఖ్‌లో దార్బుక్–శ్యోక్–దౌలత్ బేగ్ ఓల్డి రోడ్డుపై నిర్మించిన 920 మీటర్ల పొడవైన శ్యోక్ టన్నెల్ ఒక ఇంజినీరింగ్ అద్భుతమన్నారు. ప్రపంచంలోనే అతి కఠినమైన భూభాగంలో నిర్మించిన టన్నెల్ ఏడాది పొడవునా కనెక్టివిటీని అందిస్తుందని తెలిపారు. భారీ మంచు, హిమపాతాలు, అతి తక్కువ ఉష్ణోగ్రతలు ఉన్న ఈ ప్రాంతంలో రక్షణ, ప్రత్యేకించి కఠినమైన శీతాకాలంలో వేగంగా సైనిక బలగాల రవాణా, భద్రతా సామర్థ్యాన్ని పలు విధాలుగా పెంచడానికి ఇవి తోడ్పడతాయని మంత్రి తెలిపారు.

# ఎట్టకేలకు మోదీ సర్కార్

# మేల్కొంది'- డిసెంబర్ 10 నాటికి అంతా సెట్ అయ్యే ఛాన్స్!

ఇండిగో విమాన సేవలకు గత కొద్ది రోజులుగా తీవ్ర అంతరాయం కలిగిన నేపథ్యంలో, మోదీ సర్కార్ విమాన ఛార్జీలపై పరిమితులు విధించింది. దీనిపై కాంగ్రెస్ నేత పి.చిదంబరం ఆదివారం తనదైన శైలిలో విమర్శలు గుప్పించారు. మోదీ సర్కార్ ఆలస్యంగా మేల్కొందని అన్నారు. విమానయాన రంగం కేవలం రెండు సంస్థల గుత్తాధిపత్యంలో (%ఎబశీజూశీశ్రీఎ%)లో కొనసాగినంత కాలం ఈ ధరల నియంత్రణ అమలులో ఉండాలని ఆయన డిమాండ్ చేశారు. గత కొద్ది రోజులుగా ఇండిగో విమాన సర్వీసులకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. దీనితో వందలాది విమానాలు రద్దు అయ్యాయి. వేలాది మంది ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ఈ సంక్షోభం ఇప్పటికీ కొనసాగుతోంది. బహుశా డిసెంబర్ 10 నాటికి అంతా సెట్ కావచ్చని ఇండిగో చెబుతోంది. ఈ నేపథ్యంలోనే మాజీ కేంద్ర ఆర్థిక మంత్రి చిదంబరం ఎక్స్ వేదికగా ఓ పోస్టు పెట్టారు.

"విమానయాన మంత్రిత్వ శాఖ ఎట్టకేలకు మేల్కొని ఎకానమీ క్లాస్ ఫ్లైట్ టికెట్ల ఛార్జీలపై పరిమితులు విధించింది. అందుకు నేను చాలా సంతోషిస్తున్నాను. అయితే దేశీయ విమానయాన రంగంలో కేవలం రెండు ప్రధాన సంస్థలు మాత్రమే గుత్తాధిపత్యం కొనసాగుతున్న కాలం, ఎకానమీ క్లాస్ ఛార్జీలపై పరిమితులు తప్పనిసరిగా అమలులో ఉండాలి. ఎందుకంటే బలమైన పోటీ లేనప్పుడు, అత్యధిక ప్రజల ప్రయోజనాలను పరిరక్షించడానికి ఉన్న ఏకైక మార్గం ధరల నియంత్రణే."



– పి.చిదంబరం, కాంగ్రెస్ నేత, మాజీ కేంద్ర ఆర్థిక మంత్రి

ప్రభుత్వం ఫెయిల్ అయ్యింది!గత కొద్ది రోజులుగా ఇండిగో విమాన సర్వీసులు స్తంభించిపోవడం అనేది ఆ సంస్థ యాజమాన్యం, విమానయాన మంత్రిత్వ శాఖ, డీజీసీఏతో సహా మోదీ ప్రభుత్వపు వైఫల్యాన్ని ఎత్తి చూపుతోందని చిదంబరం వ్యాఖ్యానించారు. 'కొత్త పైలట్ డ్యూటీ టైమ్ రూల్స్ జనవరి 2024లో నోటిఫై అయ్యాయి. కానీ విమానయాన సంస్థలు ఆ నిబంధనలకు అనుగుణంగా తమ కార్యకలాపాలను మార్చుకునేలా ప్రభుత్వం మార్గనిర్దేశం చేయడంలో పూర్తిగా విఫలమైంది. దీనికి విమానయాన మంత్రిత్వ శాఖ, డీజీసీఏ పూర్తిగా బాధ్యత వహించాలి' అని చిదంబరం ఆరోపించారు. "సంక్షోభం మొదలై తీవ్రరూపం దాల్చినప్పుడు, ప్రభుత్వం దిశా నిర్దేశం చేయలేకపోయింది. పూర్తిగా నిస్సహాయంగా ఉండిపోయింది. చివరికి చేతులెత్తేసింది" అని చిదంబరం విమర్శించారు.

మరోవైపు ఇండిగో నెట్‌వర్క్‌ను స్థిరీకరించే దిశగా ప్రయత్నాలు ముమ్మరం చేసినట్లు ఇండిగో ఆదివారం తెలిపింది. బహుశా డిసెంబర్ 10 నాటికి అంతా సెట్ అయ్యే అవకాశం ఉందని తెలిపింది. ఆదివారం 1,650 విమానాలను నడుపుతున్నట్లు పేర్కొంది. ఆన్–టైమ్ పనితీరు కూడా 75 శాతం మేర మెరుగుపడిందని తెలిపింది.

ఇండిగో సంక్షోభం వల్ల ప్రయాణికులు ఎంతో మానసిక క్షోభకు గురయ్యారని పౌరవిమానయానశాఖ సహాయ మంత్రి మురళీధర్ మొహోల్ అన్నారు. దీనికంతటికీ బాధ్యులు ఎవరో గుర్తించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. బాధ్యులను ఎవరినీ వదిలిపెట్టే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. మరోవైపు రవాణా, పర్యాటకం, సాంస్కృతిక వ్యవహారాల పార్లమెంటరీ స్థాయి సంఘం, ఇండిగో విమానయాన సంస్థ ప్రతినిధులతో పాటు, సంబంధిత అధికారులు అందరికీ సమన్లు జారీ చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

# వందేమాతరం@150 ఏళ్లు- పార్లమెంట్‌లో ప్రత్యేక చర్చ- 10 గంటలు కేటాయింపు

: పార్లమెంటు శీతాకాల సమావేశాల వేళ సోమవారం (డిసెంబరు 8న) లోక్‌సభలో జాతీయ గేయం వందేమాతరంపై ప్రత్యేక చర్చ జరగనుంది. వందేమాతరం 150వ వార్షికోత్సవాలను పురస్కరించుకొని ఈ చర్చను మధ్యాహ్నం 12 గంటలకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రారంభించనున్నారు. ఈ అంశంపై సభను ఉద్దేశించి ఆయన సుదీర్ఘ ప్రసంగం చేయనున్నారు. ఈ ప్రత్యేక చర్చను ముగించే ప్రసంగాన్ని రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ చేస్తారు. వందేమాతరంపై లోక్‌సభలో చర్చ కోసం మొత్తం 10 గంటల సమయాన్ని కేటాయించారు. ఇందులో 3 గంటల సమయాన్ని అధికార ఎన్‌డీఏ కూటమికి కేటాయించడం గమనార్హం. లోక్‌సభలో ప్రత్యేక చర్చ సందర్భంగా వందేమాతరంతో ముడిపడిన కీలకమైన చారిత్రక విశేషాలు ప్రస్తావనకు వచ్చే అవకాశం ఉంది. వందేమాతరంపై లోక్‌సభలో జరిగే ప్రత్యేక చర్చలో కాంగ్రెస్ తరఫున 8 మంది ఎంపీలు ప్రసంగించనున్నారు. ఈ జాబితాలో గౌరవ్ గొగోయ్ (విపక్ష ఉపనేత), ప్రియాంకాగాంధీ, దీపేందర్ హుడా, బిమల్ అకోయిజం, ప్రణితి షిండే, ప్రశాంత్ పదోల్, చామల కిరణ్ కుమార్ రెడ్డి, జ్యోత్స్న మహంత్ ఉన్నారు.

వందేమాతరంపై మంగళవారం రోజు (డిసెంబరు 9న) రాజ్యసభలోనూ ప్రత్యేక చర్చ జరగనుంది. ఈ చర్చను కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రారంభించే అవకాశాలు ఉన్నాయి. ఆయన తర్వాత కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి, రాజ్యసభ అధికార పక్షం నేత జేపీ నడ్డా ప్రసంగిస్తారు. డిసెంబరు 1న మొదలైన పార్లమెంటు శీతాకాల సమావేశాలు డిసెంబరు 19 వరకు కొనసాగుతాయి. వందేమాతరం 150 వసంతాలను పూర్తి చేసుకున్న సందర్భంగా, ఆ జాతీయ గేయం స్మారకోత్సవాలను ప్రధానమంత్రి నరేంద్రమోదీ నవంబరు 7న దిల్లీలో ప్రారంభించారు. బంకిమ్ చంద్ర ఛటర్జీ రచించిన వందేమాతర గేయం తొలిసారిగా 1875 సంవత్సరం నవంబరు 7న 'బంగ దర్శన్' అనే సాహిత్య పత్రికలో ప్రచురితమైంది. అనంతరం ఆ గేయాన్ని తన నవల 'ఆనంద్ మఠ్'లో బంకిమ్ చంద్ర ఛటర్జీ చేర్చారు. ఈ నవల 1882లో ప్రచురితమైంది. వందేమాతరం గేయాన్ని సంగీతపరంగా స్వరపర్చిన వ్యక్తి జాదూనాథ్ భట్టాచార్య. 1896లో కోల్‌కతాలో జరిగిన భారత జాతీయ కాంగ్రెస్ సమావేశం వేదికగా తొలిసారిగా వందేమాతర గేయాన్ని రవీంద్రనాథ్ ఠాగూర్ ఆలపించారు. దీంతో ఆ గేయానికి ప్రజల్లో క్రేజ్ పెరిగింది. తదుపరిగా భారత స్వాతంత్ర్య ఉద్యమంలో వందేమాతరం కీలక భాగంగా మారింది. దేశ ప్రజల్లో దేశభక్తిని రగిలే్చ మహత్తర అస్త్రంగా అవతరించింది.

మంగళ, బుధవారాల్లో లోక్‌సభలో పలు కీలక అంశాలపై చర్చ జరగనుంది. ఈ జాబితాలో ఎన్నికల సంస్కరణలు, ఓటర్ల జాబితా సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియ వంటి టాపిక్స్ ఉన్నాయి. ఎన్నికల సంస్కరణలపై బుధ, గురువారాల్లో రాజ్యసభలో చర్చ జరగనుంది. బిహార్‌లో సరిగ్గా అసెంబ్లీ ఎన్నికలకు ముందు నిర్వహించిన ఎస్ఐఆర్‌పై విపక్ష ఇండియా కూటమిలోని పార్టీలు ప్రధానంగా మాట్లాడే అవకాశాలు ఉన్నాయి. ఆ ప్రక్రియలో తాము గుర్తించిన లోపాలను లోక్‌సభలో ప్రస్తావించే ఛాన్స్ ఉంది.

## డిసెంబరు 9న 'విజయ్ దివస్'...

## రాష్ట్రవ్యాప్త సంబరాలకు పిలుపునిచ్చిన కేటీఆర్

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రకటన వెలువడిన చారిత్రక దినమైన డిసెంబర్ 9న రాష్ట్రవ్యాప్తంగా 'విజయ్ దివస్' వేడుకలను ఘనంగా నిర్వహించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. తెలంగాణ సాధన కోసం కేసీఆర్ చేసిన ఆమరణ నిరాహార దీక్ష ఫలించిన రోజును పండుగలా జరుపుకోవాలని ఆయన సూచించారు.ఈ మేరకు ఆదివారం పార్టీ నాయకులతో సమావేశమైన కేటీఆర్, ప్రతి నియోజకవర్గ, మండల, మున్సిపాలిటీ స్థాయిలో సంబరాలు చేపట్టాలని ఆదేశించారు. తెలంగాణ ఉద్యమ చరిత్రలో డిసెంబర్ 9 ఒక మైలురాయి అని, ఆ రోజును ప్రజలందరూ గుర్తుంచుకోవాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు.

ప్రత్యేక రాష్ట్రం కోసం కేసీఆర్ 2009 నవంబర్ 29న నిరాహార దీక్ష ప్రారంభించగా, తీవ్రమైన ఉద్యమ ఒత్తిడి నేపథ్యంలో 10 రోజుల తర్వాత డిసెంబర్ 9న కేంద్ర ప్రభుత్వం తెలంగాణ ఏర్పాటు ప్రక్రియను ప్రారంభిస్తున్నట్లు అధికారికంగా ప్రకటించింది. ఈ చారిత్రక నేపథ్యాన్ని స్మరించుకుంటూ వేడుకలు జరపాలని కేటీఆర్ తెలిపారు. "తెలంగాణ ప్రజల ఆకాంక్షల కోసం చేసిన పోరాట ఫలితాలు మనకు గర్వకారణం. దీక్ష ద్వారా సాధించిన విజయాన్ని జరుపుకుందాం" అని ఆయన అన్నారు.ఈ వేడుకల నిర్వహణ కోసం బీఆర్ఎస్ పార్టీ రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేస్తోంది. పార్టీ కార్యాలయాలు, బహిరంగ ప్రదేశాల్లో సమావేశాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, ర్యాలీలు నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ఈ వేడుకలు ప్రజల్లో ఐక్యతను పెంపొందిస్తాయని పార్టీ నాయకులు భావిస్తున్నారు.

## కేసీఆర్ పోయి రేవంత్ వచ్చారంతే...

## అందులో మాత్రం మార్పేమీ లేదు: కిషన్ రెడ్డి

కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల మధ్య ఎలాంటి తేడా లేదని, ఈ రెండూ కుటుంబ, అవినీతి పార్టీలేనని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడుస్తున్నా ఎన్నికల హామీలను అమలు చేయడంలో విఫలమైందని ఆరోపించారు.

హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద బీజేపీ 'రెండేళ్ల కాంగ్రెస్ నయవంచన పాలన' పేరుతో ఆదివారం మహా ధర్నా నిర్వహించింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చని హామీలపై ఒక చార్జ్‌షీట్‌ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో కిషన్ రెడ్డి మాట్లాడుతూ, పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో కేసీఆర్ కుటుంబం రాష్ట్రాన్ని ఎలా దోచుకుందో చూశామని, ఇప్పుడు కాంగ్రెస్ పాలనలోనూ అదే జరుగుతోందని ఆరోపించారు. మిగులు బడ్జెట్‌తో ఉన్న తెలంగాణ, ఇప్పుడు అప్పుల రాష్ట్రంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రజలకు ఏం చేశారని 'ప్రజా పాలన' పేరుతో ఉత్సవాలు నిర్వహిస్తున్నారంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై ఆయన మండిపడ్డారు. "కేసీఆర్ పోయి రేవంత్ రెడ్డి వచ్చారంతే.. పాలనలో, దోపిడీలో ఎలాంటి మార్పు లేదు" అని ఆయన వ్యంగ్యాస్త్రాలు సంధించారు. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలతో ఎందుకు రాజీనామా చేయించలేదని సీఎంను నిలదీశారు.నిరుద్యోగ భృతి రూ.4 వేలు, వృద్ధులు, వికలాంగులకు పెన్షన్ల పెంపు, ఉద్యోగాల భర్తీ వంటి హామీల గతి ఏమైందని కిషన్ రెడ్డి ప్రశ్నించారు. బెల్ట్ షాపులను రద్దు చేస్తామని చెప్పి, ఇప్పుడు మద్యం అమ్మకాలతో కుటుంబాలను రోడ్డున పడేస్తున్నారని విమర్శించారు. ఈ రెండేళ్లలో ఇచ్చిన హామీలు అమలు చేసి ఉంటే, తనతో బహిరంగ చర్చకు రావాలంటూ సీఎం రేవంత్ రెడ్డికి కిషన్ రెడ్డి సవాల్ విసిరారు. ఈ ధర్నాలో బీజేపీ ఎమ్మెల్యేలు, నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## స్పీకర్‌కు హరీశ్ రావు ఘాటు లేఖ...

## ఫిరాయింపు ఎమ్మెల్యేల అంశంపై ఫైర్

తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి టి. హరీశ్ రావు ఘాటు లేఖ రాశారు. గడిచిన రెండేళ్లుగా శాసనసభలో తీవ్రమైన లోపాలు జరుగుతున్నాయని, ఇది శాసనసభ రాజ్యాంగబద్ధమైన విశ్వసనీయతను దెబ్బతీస్తోందని ఆయన ఆరోపించారు. స్పీకర్‌గా ప్రసాద్ కుమార్ రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ లేఖను విడుదల చేయడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది.ముఖ్యంగా బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి ఫిరాయించిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయడంలో జరుగుతున్న తీవ్ర జాప్యంపై హరీశ్ రావు తన లేఖలో తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దాదాపు 10 మంది ఎమ్మెల్యేలపై తాము పిటిషన్లు దాఖలు చేసినా, వాటిపై నిర్ణయం తీసుకోకపోవడం రాజ్యాంగంలోని ఆర్టికల్ 191(2)ను ఉల్లంఘించడమేనని పేర్కొన్నారు. ఈ విషయంలో సుప్రీంకోర్టు చేసిన తీవ్ర హెచ్చరికలను కూడా ఆయన గుర్తుచేశారు. "ఆపరేషన్ సక్సెస్, పేషెంట్ డెడ్" అన్న చందంగా ఎమ్మెల్యేల పదవీకాలం ముగిశాక తీర్పు ఇస్తే ప్రయోజనం ఉండదని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించిన విషయాన్ని ప్రస్తావించారు.గడిచిన రెండేళ్లుగా సభా కమిటీలను ఏర్పాటు చేయకపోవడం, డిప్యూటీ స్పీకర్ నియామకం చేపట్టకపోవడం వల్ల ప్రివిలేజ్ కమిటీ వంటివి పనిచేయడం లేదని హరీశ్ రావు విమర్శించారు. అసెంబ్లీ పనిదినాలు గణనీయంగా తగ్గిపోయాయని, ప్రశ్నోత్తరాల సమయంలో సభ్యులకు సరైన అవకాశం ఇవ్వడం లేదని, అన్‌స్టార్డ్ ప్రశ్నలకు సకాలంలో సమాధానాలు రావడం లేదని పేర్కొన్నారు.ఈ లోపాలను సరిదిద్దేందుకు తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరుతూ హరీశ్ రావు సూచనలు చేశారు. ఏడాదికి కనీసం 30 రోజులు సభను నిర్వహించాలని, సభా కమిటీలను వెంటనే ఏర్పాటు చేయాలని, డిప్యూటీ స్పీకర్ ఎన్నికను పూర్తి చేయాలని, పెండింగ్‌లో ఉన్న అనర్హత పిటిషన్లపై తక్షణమే నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ లేఖ ప్రతిని శాసనసభా వ్యవహారాల మంత్రికి కూడా పంపిన హరీశ్ రావు, సభ గౌరవాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు.

## గోవా నైట్ క్లబ్ దుర్ఘటన నేరపూరిత వైఫల్యం- సీఎం

## రాజీనామా చేయాలి : రాహుల్ గాంధీ

చనిపోయిన 25 మంది కుటుంబాలకు ఆయన ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని తాను కోరుకుంటున్నట్లు చెప్పారు.

**సమగ్ర దర్యాప్తు చేయించాలి : ఖర్గే**

"గోవా నైట్ క్లబ్ ప్రమాదం తరహా దుర్ఘటనలు మళ్లీ జరగకుండా జాగ్రత్త చర్యలు చేపట్టాలి. దీనిపై సమగ్ర దర్యాప్తు చేయించాలి. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి. అన్ని నైట్ క్లబ్‌లలో అగ్నిప్రమాదాలను నిలువరించే భద్రతా ఏర్పాట్లు చేయించాలి. ఈ ప్రమాదంలో చనిపోయిన వారి కుటుంబాలకు నా ప్రగాఢ సంతాపాన్ని, సానుభూతిని తెలుపుతున్నాను. బాధిత కుటుంబాలకు అక్కడున్న కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు వీలైనంత సహాయ సహకారాలను అందించాలి. ఈ కష్టకాలంలో వారికి అండగా నిలవాలి" అని పేర్కొంటూ 'ఎక్స్' వేదికగా కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ట్వీట్ చేశారు.

**భద్రతా ప్రమాణాలు లేకనే ఇలాంటి ప్రమాదాలు : కేసీ వేణుగోపాల్**

"గోవాలోని అర్పోరాలో ఉన్న నైట్ క్లబ్‌లో జరిగిన అగ్నిప్రమాద ఘటన అందరికీ షాక్ కలిగించింది. 25 మంది చనిపోవడం బాధాకరం. గోవా నైట్ క్లబ్‌లో భద్రతా ప్రమాణాలపై అధికారులు సరిగ్గా పర్యవేక్షణ చేయలేదు. దీని పర్యవసానంగానే ఈ ప్రమాదం జరిగింది. అగ్నిప్రమాదం జరిగినప్పుడు నిరోధించే కనీస ఏర్పాట్లు కూడా నైట్ క్లబ్‌లో లేకపోవడం ఆందోళనకరం. ఇకనైనా ఆ ఏర్పాట్లన్నీ నైట్ క్లబ్‌లో చేయించాలి. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి" అని పేర్కొంటూ 'ఎక్స్' వేదికగా కాంగ్రెస్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి (సంస్థాగత వ్యవహారాలు) కేసీ వేణుగోపాల్ ట్వీట్ చేశారు.

**పర్మిషన్లు లేకుండానే ఆ నైట్ క్లబ్‌ను నడుపుతున్నారు: మాణిక్‌రావ్ ఠాక్రే**

గోవాలోని అర్పోరాలో ఉన్న 'బర్చ్ బై రోమియో లేన్' నైట్ క్లబ్‌ను కాంగ్రెస్ పార్టీ గోవా వ్యవహారాల ఇంఛార్జి మాణిక్‌రావ్ ఠాక్రే, రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు అమిత్ పాట్కర్ ఆదివారం సందర్శించారు. ఈసందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ మాణిక్‌రావ్ ఠాక్రే కీలక వ్యాఖ్యలు చేశారు. కనీసం ఎక్సైజ్ శాఖ నుంచి లిక్కర్ అమ్మే అనుమతిని తీసుకోకుండానే 'బర్చ్ బై రోమియో లేన్' నైట్ క్లబ్‌ను నడుపుతున్నారని ఆయన తెలిపారు. అగ్నిమాపక, అత్యవసర సేవల విభాగాల నుంచి 'నో ఆబ్జెక్షన్ సర్టిఫికెట్' (ఎన్ఓసీ)ను కూడా ఆ క్లబ్ పొందలేదన్నారు. అయినా ఏడాదికాలంగా ఈ క్లబ్ నడుస్తుండటాన్ని బట్టి, దానికి ఎవరో సహకారాన్ని అందిస్తున్నట్లు స్పష్టమవుతోందని మాణిక్‌రావ్ ఠాక్రే పేర్కొన్నారు. 25 మంది ప్రాణాలు పోయిన ఈ ఘటనకు బాధ్యత వహిస్తూ సీఎం ప్రమోద్ సావంత్ రాజీనామా చేయాలన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతల నిర్వహణలో సీఎం విఫలం అయ్యారని మండిపడ్డారు. ఈ తరహా ఘటనల వల్ల గోవా సందర్శనకు వచ్చే టూరిస్టులకు భద్రతపై సందేహాలు రేకెత్తుతాయన్నారు.

**క్షతగాత్రులకు గవర్నర్ అశోక గజపతి రాజు పరామర్శ**

గోవా మెడికల్ కాలేజ్ అండ్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న నైట్ క్లబ్ అగ్నిప్రమాద ఘటన క్షతగాత్రులను గవర్నర్ పి.అశోక గజపతి రాజు పరామర్శించారు. ఈ ఆస్పత్రిలో చికిత్సపొందుతున్న ఆరుగురిని ఆయన కలిశారు. వారికి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. నైట్ క్లబ్ అగ్నిప్రమాదాన్ని దురదృష్టకర ఘటనగా గవర్నర్ అభివర్ణించారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందుతోందన్నారు. వాళ్లంతా త్వరగా రికవర్ కావాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. అన్ని ప్రభుత్వ నియంత్రణ విభాగాలపై సమీక్ష నిర్వహించి, ఇలాంటి ప్రమాదాలు మళ్లీ జరగకుండా చర్యలు చేపడతామని రాష్ట్ర ప్రభుత్వం తనకు తెలియజేసిందని అశోక గజపతి రాజు చెప్పారు.

దిన పత్రిక తొలి సమయం

సోమవారం 08 డిసెంబర్ 2025

## ముంపు నష్టపరిహారం 25లక్షలు ఇప్పిస్తే....ఎన్నికల నుండి తప్పుకుంటాం.

తొలి సమయం, వనపర్తి డిసెంబర్ 07కాంగ్రెస్ పార్టీనీ నమ్మితే నట్టేట మునిగినట్టే.చేసిన అభివృద్ధిని కొనసాగించలేని దుస్థితి కాంగ్రెస్ నాయకులది. సింగిరెడ్డి.నిరంజన్ రెడ్డి మాజీ మంత్రివర్యులు.గణపురం సర్పంచ్ ఎన్నికల సందర్భంగా గౌరవ నిరంజన్ రెడ్డి తమ అభ్యర్థి క్యామ.అజంతా తరపున ఇంటింటి ప్రచారం నిర్వహించి బహిరంగ సభలో ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 12ఏండ్ల క్రింద గణపురం ఎట్లుండే నేడు ఎట్లా ఉందో ప్రజలు భేరిజూ వేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.గణప సముద్రం ముంపు రైతులకు కాంగ్రెస్ నాయకులు ఏకారకు 25లక్షలు నష్టపరిహారం ఇప్పిస్తామని నమ్మబలికిన కాంగ్రెస్ దొంగలు ఎక్కడ ఉన్నారని అన్నారు. ఎకరాకు 11లక్షల 75వేలు ఇప్పిస్తానని అన్నమాటకు కట్టుబడి ఉన్నానని అన్నారు. ఇప్పటికైనా 25లక్షల నష్టపరిహారం ఇస్తామని కాంగ్రెస్ నాయకులు మాట ఇస్తే క్యామ.అజంతా ఎన్నికల బరినుండి తప్పుకుంటుందని సవాల్ విసిరారు.చేసిన అభివృద్ధి కొనసాగించలేని దుస్థితి కాంగ్రెస్ నాయకులది అని దుయ్యబట్టారు.పేదప్రజల కోసం 315ప్లాట్లు లేఔట్ వేసి సిద్ధంగా ఉంచితే పంపిణీ చేయలేని వారికి పాలించే హక్కు ఎక్కడిదని అన్నారు.ఓట్లు అడిగే కాంగ్రెస్ నాయకులను ఆసరా పింఛన్లు 4000,మహిళకు 2500, కళ్యాణ లక్ష్మీ ద్వారా తులం బంగారం,విద్యార్థులకు స్కూటీలు, ధాన్యానికి బోనస్,కె.సి.ఆర్ కిట్టు,కంటి వెలుగు పథకాలు ఏవి అని నిలదీయాలని పిలుపు నిచ్చారు.రెండేండ్లలో మళ్ళీ బి.ఆర్.ఎస్ అధికారంలోకి వస్తుందని అభివృద్ధి కొనసాగించాలంటే క్యామా.అజంతా గారి కత్తెర గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. మండల నాయకులు,మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు నందిమల్ల.అశోక్

## అడ్వకేట్ ఆనంద్ కు అభ్యర్థుల కృతజ్ఞతలు



తొలి సమయం, ఇల్లందు!డిసెంబర్, 07. ఇల్లెందు స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల నామినేషన్ పత్రాలను పూరించిన నోటరీ అడ్వకేట్ దంతాల ఆనంద్ ను అభ్యర్థులు కృతజ్ఞతలు తెలిపారు. ఇల్లందు మండలం లో అన్ని పంచాయతీలకు సంబంధించిన సర్పంచ్ ,వార్డ్ సభ్యుల నామినేషన్ పత్రాలు స్క్రూట్నీలో అంగీకరించినట్లు అభ్యర్థులు అడ్వకేట్ ఆనంద్ కు తెలిపినట్లు పేర్కొన్నారు. అభ్యర్థులందరూ విజయం సాధించాలని అడ్వకేట్ ఆనంద్ ఆకాంక్షించారు.

### గ్రామపంచాయతీ సర్పంచ్, వార్డ్ అభ్యర్థుల జోరుగా ప్రచారం ప్రారంభం

### ఐ .ఎఫ్ . టి .యు .జిల్లా అధ్యక్షులు కోక్కు సారంగపాణి.





తొలి సమయం, కాచనపల్లిడిసెంబర్. 07.సిపిఐ(ఎం.ఎల్)న్యూ డెమోక్రసీ నుంచి పోటీచేస్తున్న కాచనపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థి జరుపుల కిషన్,1వ వార్డుకు అటికం సుజాత,2వ వార్డుకు పూనెం సురేష్,3వ వార్డుకు పూనెం అశోక్ కుమార్(చిన్న బాబు)లను గెలిపించాలని కోరుతూ ఆదివారం కాచనపల్లిలో ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు కొక్కు సారంగపాణి,సి.పి.ఐ (ఎం.ఎల్)న్యూడెమోక్రసీ మండలకార్యదర్శి పూణెం రంగయ్య,మండల నాయకులు అటికం శేఖర్, యనగంటి చిరంజీవి,య నగంటి లాజర్,బొమ్మెర వీరన్న,పూనెం సత్యం,మాలోత్ శ్రీను, పూనెం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

### గుండాల మండలం మామ కర్నూల్ సర్పంచ్ ప్రకటన



తొలి సమయం, గుండాలడిసెంబర్, 07.నేను సి.పి.ఐ(ఎం.ఎల్)ప్రజా పందా మాస్ లైన్ అభ్యర్థిని కాదు.నన్ను న్యూడెమోక్రసీ, బి.ఆర్.ఎస్, కాంగ్రెస్, తుడుందెబ్బ,ప్రజా పందా మాస్ లైన్ పార్టీ లు నన్ను ఏకిగ్రీవంగా ఎన్నుకున్నారు నన్ను ఏకిగ్రీవంగా ఎన్నుకున్న విప్లవ పార్టీలు మరియు ఆదివాసీ సంఘాలకు, మరియు గ్రామ ప్రజలకు ధన్యవాదములుఅభివృద్ధి కి కట్టుబడి ఉంటాను.

# నిస్వార్థ సేవ కోసం బి.ఆర్.ఎస్ అభ్యర్థులను గెలిపించాలి.





తొలి సమయం, వనపర్తి డిసెంబర్ 07 పెద్దగూడెం,కడుకుంట్ల గ్రామాలు అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలి. పలుస.రమేష్ గౌడ్ మాజీ మున్సిపల్ చైర్మన్.

గౌరవ నిరంజన్ రెడ్డి ఆదేశం మేరకు ఈరోజు మాజీ మున్సిపల్ చైర్మన్ పలుస రమేష్ గౌడ్ పెద్దగూడెం, కడుకుంట్ల గ్రామాలలో బి.ఆర్.ఎస్ అభ్యర్థులు తిరుపతయ్య,పుష్పలత గార్లను గెలిపించాలని విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కడుకుంట్ల, పెద్దగూడెం గ్రామాలకు సాగు నీరు ఇచ్చి ఈ ప్రాంతాన్ని సస్యశామలం చేశారని రైతుల ఈరోజు జీవనోపాధి పెరిగి రారాజుగా ఉన్నారని అన్నారు. అభివృద్ధి కొనసాగాలంటే బి.ఆర్.ఎస్ అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమములో



కె.మాణిక్యం,ప్రమీలమ్మ,గంధం.పరంజ్యోతి,బండారు.కృష్ణ, ఉంగ్లం.తిరుమల్,డాక్టర్.డ్యానియల్ తదితరులుపాల్గొన్నారు. నందిమల్ల.అశోక్ జిల్లా మీడియా కన్వీనర్

# చిత్తారు శ్రీహరి యాదవ్ సేవలు మరువలేనివి



### చిత్తారు శ్రీహరి యాదవ్ సేవలు మరువలేనివి

### మేకల మల్లిబాబు యాదవ్ ,

### చిత్తారు సింహాద్రి యాదవ్.

తొలి సమయం, కామేపల్లిడిసెంబర్. 07. చిత్తారు శ్రీహరి యాదవ్ బీసీ ఎస్సీ ఎస్టీలతోపాటు జిల్లాలోని యాదవులకు చేసిన సేవలు ఎన్నటికీ మర్చిపోలేమని, జిల్లా అఖిల భారత యాదవ మహాసభకు వారే మార్గదర్శకులని, వారి ఆశయాలని సాధిస్తామని అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లి బాబు యాదవ్, జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్, రాష్ట్ర కార్యదర్శి లోడిగ వెంకన్న యాదవ్, దుబాకుల శ్రీనివాస్ యాదవ్ పేర్కొన్నారు. చిత్తారు శ్రీహరి యాదవ్ 14వ వర్ధంతి వేడుకలు చింతకాని మండలం అష్టగుర్తి గ్రామంలో, కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జరిగిన సంతాప సభలో మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ శ్రీహరి యాదవ్ కీర్తిశేషులై సుదీర్ఘకాలం అయినప్పటికీ వారి స్మృతులను ఎప్పటికీ మర్చిపోలేమని, అతి చిన్న వయసులోనే రాష్ట్రస్థాయి నాయకత్వానికి ఎదిగారని, ఆ రోజులలో ఎవరికి ఎప్పుడు ఎలాంటి ఆపద వచ్చి కబురు వస్తే క్షణం పాటు కూడా ఆలోచించకుండా సమస్యను పరిష్కరించే వారని అలాంటి నాయకులను చిన్న వయసులో కోల్పోవడం అఖిల భారత యాదవ మహాసభకు, జిల్లా యాదవులకు ఇప్పటికీ లోటుగా కనిపిస్తుందని విచారం వ్యక్తం చేశారు. అఖిల భారత యాదవ మహాసభ జిల్లా నాయకులు సింహాద్రి యాదవ్ తో పాటు వక్తలు మాట్లాడుతూ వారు యాదవుల అభివృద్ధి గురించి ఆలోచించే వారని, రాజకీయాలు వర్గాలు లేకుండా యాదవులు ఐక్యంగా ఉండాలని, ఐక్యంగా ఉంటే ఎవరికి బానిసత్వం చేయాల్సిన అవసరం లేదని ప్రతిసారి చెప్తుండేవారని, వారి ఆశయాన్ని సాధించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా యాదవులు " శ్రీహరి యాదవ్ ఆశయాలు సాధిస్తాం సాధిస్తాం అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో చేతుల నాగేశ్వరరావు, బండారు ప్రభాకర్ కనకబండి విజయలక్ష్మి నన్నే బోయిన పద్మ, పొదిల సతీష్, పొదిల పాపారావు, శీలం పుల్లయ్య, గుండ్ల మన్మధరావు కొమ్మినేని అప్పారావు, ఎస్.కె రబ్బానీ పాషా, ధరావత్ లాలు, నగేష్, చిత్తారు పెద్ద పుల్లయ్య చిత్తారు మల్లేశం, గంగదేవుల రమేష్ గంగదేవుల రంగయ్య, వాకదాని కోటేశ్వరరావు రాగం కోటేశ్వరరావు, ఇమ్మడి రామారావు సింగాల సత్యం యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# సమ్మక్క బిసారలమ్మ దీవెనలతో ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించిన పాయం స్వాతి



**తొలి సమయ ఇల్లందుడిసెంబర్, 07.** ఇల్లందు మండలం బాలాజీ నగర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పాయం స్వాతి , సమ్మక్క బిసారలమ్మ ల గద్దెల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రచారాన్ని ప్రారంభించారు. ఇల్లందు మండల కాంగ్రెస్ అధ్యక్షులు పులి సైదులు పాల్గొని గడపగడపకు సర్పంచ్ అభ్యర్థి ఉపాయం స్వాతి తో పాటు 12 మంది వార్డు మెంబర్లను కూడా గెలిపించుకోవాలని ప్రచారం నిర్వహించారు.సైదులు మాట్లాడుతూ ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆదేశానుసారం బాలాజీ నగర్ సర్పంచు, వార్డు మెంబర్లను గెలిపించుకుంటే స్థానిక ఎమ్మెల్యే అండదండలతో గ్రామపంచాయతీ అభివృద్ధిజరిపించుకోవచ్చని,చెప్పారు పోటీల్లో ఉన్న అభ్యర్థులను అధికమెజార్టీతోగెలిపించుకోవాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు దొడ్డ డానియల్, జాఫర్ ,కోటి ,చిల్లా శ్రీనివాసు ,కాంగ్రెస్ ముఖ్య నాయకులు ,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పంజాబ్ సీఎం పదవికి రూ.500 కోట్లా? సిద్ధూ భార్య వ్యాఖ్యలతో రాజకీయ దుమారం

### సిద్ధూ భార్య వ్యాఖ్యలపై కాంగ్రెస్ సమాధానం చెప్పాలన్న బీజేపీ, ఆప్

### కాంగ్రెస్‌లో ‘మనీ బ్యాగ్’ రాజకీయాలు బట్టబయలయ్యాయని బీజేపీ విమర్శ

### ఇది కాంగ్రెస్ పార్టీ అసలు స్వరూపాన్ని బయటపెట్టిందని ఆమ్ ఆద్మీ పార్టీ వ్యాఖ్య

### తన భర్తను సీఎం అభ్యర్థిగా ప్రకటిస్తేనే రాజకీయాల్లోకి వస్తారన్న కౌర్



పంజాబ్ కాంగ్రెస్‌లో అంతర్గత వ్యవహారాలపై ఆ పార్టీ నేత, మాజీ క్రికెటర్ నవజోత్ సింగ్ సిద్ధూ భార్య నవజోత్ కౌర్ సిద్ధూ చేసిన వ్యాఖ్యలు రాజకీయ దుమారం రేపాయి. “రూ.500 కోట్ల సూట్‌కేస్ ఇచ్చిన వారే ముఖ్యమంత్రి అవుతారు” అంటూ ఆమె చేసిన ఆరోపణపై బీజేపీ, ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) తీవ్రంగా స్పందించాయి. ఈ విషయంపై కాంగ్రెస్ పార్టీ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశాయి.

ఈ ఆరోపణలపై బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి తరుణ్ చుగ్ మాట్లాడుతూ.. “పంజాబ్ సీఎం పదవి ధర రూ.500 కోట్లని నవజోత్ కౌర్ బహిరంగంగా చెప్పడం ద్వారా కాంగ్రెస్‌లోని ‘మనీ బ్యాగ్’ రాజకీయాలను బట్టబయలు చేశారు. అంత డబ్బు తన భర్త చెల్లించలేకపోయారని ఆమె స్పష్టం చేశారు. ఒక సీనియర్ నేత భార్యే ఈ మాట చెప్పడం కాంగ్రెస్‌లో నైతిక పతనాన్ని సూచిస్తోంది” అని విమర్శించారు. కాంగ్రెస్ అంతర్గత వ్యవహారాలు పంజాబ్ రాజకీయాలను ప్రజాస్వామ్య ప్రక్రియ నుంచి డబ్బుతో నడిచే వేలం వ్యవస్థగా మార్చాయని ఆయన ఆరోపించారు.

ఆమ్ ఆద్మీ పార్టీ పంజాబ్ ప్రధాన కార్యదర్శి బల్తేజ్ పన్ను కూడా ఈ వ్యాఖ్యలపై మండిపడ్డారు. “కాంగ్రెస్ పార్టీ ఎలా పనిచేస్తుందో, నాయకత్వాన్ని ఎలా నిర్ణయిస్తారో, వ్యక్తిగత ప్రయోజనాల కోసం పంజాబ్ ప్రయోజనాలను ఎలా పక్కన పెడతారో నవజోత్ కౌర్ వ్యాఖ్యలు బయటపెట్టాయి. ఈ ఆందోళనకర వ్యాఖ్యలపై పంజాబ్ ప్రజలకు కాంగ్రెస్ సమాధానం చెప్పాలి” అని డిమాండ్ చేశారు.

శనివారం మీడియాతో మాట్లాడుతూ నవజోత్ కౌర్, తన భర్త నవజోత్ సింగ్ సిద్ధూను కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి అభ్యర్థిగా ప్రకటిస్తేనే ఆయన క్రియాశీల రాజకీయాల్లోకి తిరిగి వస్తారని స్పష్టం చేశారు. తాము ఎప్పుడూ పంజాబ్ కోసమే నిలబడ్డామని, కానీ ఏ పార్టీకైనా రూ.500 కోట్లు ఇచ్చేంత స్థోమత తమకు లేదని ఆమె వ్యాఖ్యానించారు.

దిన పత్రిక
తొలి సమయం
సోమవారం 08 డిసెంబర్ 2025

# వేగంగా బరువు తగ్గించుకోవాలా?

**సాధారణంగా బరువు తగ్గాలంటే చాలా మందికి వచ్చే డౌట్ ఏంటంటే జిమ్ముకు వెళ్ళాలా ? డైట్ ఫాలో చేయాలా? అయితే మేము ఏం చెప్పాలనుకుంటున్నామంటే, ఈ రెండింటిని మించిన ఒక సీక్రెట్ విషయం మీ బరువును తగ్గిస్తుంది? అదేంటో కాదు, వెయిట్ లాస్ క్యాబేజ్ రిసిపి డైట్ . కాబట్టి, తర్వగా బరువు తగ్గాలనుకునే వారు చాలా సింపుల్ గా క్యాబేజ్ సూప్ రిసిపిని ఫాలో అవ్వడమే. మరి అదెలా బరువు తగ్గించడంలో సహాయపడుతుంది, ఇందులోని రహస్యమేంటి అన్న విషయం మనం ఇప్పుడు తెలుసుకుందాం.**

క్యాబేజ్ సూప్ ఈ సింపుల్ క్యాబేజ్ సూప్ రిసిపి మీ శరీరంలో సరైన ప్రదేశంలో ఎలా పనిచేయాలో అలా పనిచేస్తుంది. ముఖ్యంగా బరువు తగ్గించడంలో చాలా ప్రభావవంతంగా పనిచేస్తుంది. ఇంకా హెల్తీ లైఫ్ స్టైల్ ను ప్రోత్సహిస్తుంది. బరువు తగ్గించే ప్రణాళికలు మరియు డైట్ కొన్ని సందర్భాల్లో ఎక్కువ సమయం తీసుకుంటుంది మరియు అందుకు కఠిన ఆహార నియమాలు పాటించాల్సి ఉంటుంది. అయితే క్యాబేజ్ సూప్ రిసిపితో అలాంటి హార్డ్ వర్క్ అవసరం లేకుండానే గొప్ప ఫలితాలను సాధించవచ్చు అని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అందుకు జతగా అరగంట లేదా ఒక గంట సేపు వ్యాయామం చేస్తే చాలు. ఈ లీఫ్ వెజిటేబుల్ సూప్ మీకు కావల్సిన రుచి అందిస్తుంది. కాబట్టి, దీన్ని మీరు కూడా ఏవిధంగానూ నిరాకరించరు. ఇది శరీరానికి చాలా మంచిది. క్యాలరీలు తక్కువ. ఫైబర్ ఎక్కువ. ప్రతి 100గ్రాముల క్యాబేజ్ సూప్ నుండి కేవలం 15-20క్యాలరీలు మాత్రమే పొందుతారు. దీన్ని సరిగా వండినట్లైతే దీని ఉండే ప్రయోజకరమైన ప్రోటీన్లు మరియు విటమిన్లు మీ శరీరానికి అందుతాయి. ఫర్ఫెక్ట్ వెయిట్ లాస్ క్యాబేజ్ సూప్ డైట్ ను మీరు తయారుచేసుకోవాలంటే, అందులో ఇంకా మీరు క్యారెట్, పార్స్లే, మష్రుమ్, పచ్చిబఠానీలు, బీన్స్ వంటివి చేర్చుకోవాలి. దాంతో రుచిగాను మరియు శరీరానికి అందాల్సిన పోషకాలు అందుతాయి. బరువు తగ్గడానికి బెస్ట్ క్యాబేజ్ సూప్ రిసిపి : కావల్సినవి 5 కప్పుల తాజా క్యాబేజీని ముక్కలు. 6-7 కప్పుల నీరు లేదా కూరగాయలు ఉడికించిన నీరు. 3 కొత్తిమీర ఒక కొమ్మ 4-5 బీన్స్ 1 ఉల్లిపాయ 4-5 వెల్లుల్లి రెబ్బలు, చక్కగా తరిగిన. 2 సన్నగా తరిగిన పుట్టగొడుగులు. 1 తురిమిన క్యారెట్. సూప్ రుచికి 1 టీస్పూన్ ఆలివ్ ఆయిల్ లేదా నువ్వుల నూనె. మీ రుచికి తగ్గట్లు చక్కెర మరియు ఉప్పు. తెలుపు మరియు నల్ల మిరియాలు మరియు కొత్తిమీర అలంకరించడానికి మాత్రమే.

తయారుచేయు పద్ధతి: నీళ్లు లేదా వెజిటేబుల్ స్టాక్ ఉడికించడానికి ఒక పెద్ద పాన్ తీసుకోండి. ఇప్పుడు పాన్ లో అన్ని కూరగాయలు వేసి బాగా కలపాలి. తక్కువ మంట మీద 15-20 నిమిషాలు వేడి చేయండి. మీ రుచికి అనుగుణంగా చక్కెర మరియు ఉప్పు కలపండి. మీ సూప్ అలంకరించడానికి మిరియాలు, నూనె మరియు తరిగిన కొత్తిమీర జోడించండి. సూప్ రుచిని ఆస్వాదించాలంటే వేడిగా తాగాలి. బరువు తగ్గడానికి క్యాబేజ్ సూప్ రిసిపి అందించే ప్రయోజనాలు: క్యాబేజ్ సూప్ రిసిపి బరువు తగ్గించడానికి అందించే ప్రయోజనాలు ఈ క్రింది విధంగా..





బరువు తగ్గడాన్ని ప్రోత్సహిస్తుంది: ఇది తక్కువ వ్యవధిలో వేగంగా బరువు తగ్గడానికి మీకు సహాయపడుతుంది. ఫలితాలు, వ్యక్తికి వ్యక్తికి మారుతూ ఉంటాయి. ఈ డైట్ ప్రధానంగా బరువు తగ్గడానికి మాత్రమే. ఈ క్యాబేజీ సూప్ తక్కువ సంతృప్త కొవ్వులు (లో శ్యాచురేటెడ్ ఫ్యాట్స్) మరియు జీరో కొలెస్ట్రాల్ కలిగి ఉంటాయి. 11 ఆకలి ఉండదు: మీకు కావలసినన్ని సార్లు ఈ సూప్ తీసుకోవచ్చు. మీరు ఈ సూప్ తో పాటు అపరిమిత పండ్లను కూడా తీసుకోవచ్చు. కాబట్టి మీరు ఆకలి బాధలను అనుభవించాల్సిన అవసరం లేదు మరియు మీరు తినడం పరిమితం చేయడం ద్వారా మిమ్మల్ని మీరు శిక్షించుకోవాల్సిన అవసరం ఉండదు. 18- విటమిన్లు మరియు పోషకాలు: ఈ సులభమైన క్యాబేజీ సూప్ రెసిపీలో చాలా కూరగాయలు ఉన్నాయి. కనుక ఇది విటమిన్లు మరియు పోషకాలతో సమృద్ధిగా ఉంటుంది. మీరు సూప్ తో పాటు పండ్లు, మాంసం మరియు చేపలను తీసుకోవచ్చు, తద్వారా బరువు తగ్గేటప్పుడు విటమిన్లు మరియు పోషకాలు క్షీణించవు. డార్క్ బెర్రీలు మరియు టమోటాలు మీ శరీరం నుండి విషాన్ని తొలగించడంలో సహాయపడతాయి.

**సులువు మరియు చౌకైనది:** క్యాబేజీ సూప్ చాలా చౌకైనది మరియు తయారు చేయడం సులభం. ఇంతకంటే ఉత్సాహం కలిగించే విషయం ఏమిటి! మీకు కావలసినన్ని సార్లు, రోజుకు ఒక కప్పు సూప్‌తో పాటు మితంగా ఆహారాన్ని తీసుకోండి. శక్తిని అందిస్తుంది: క్యాబేజీ సూప్ మీ తేలికగా ఉన్న భావనను కలిగిస్తుంది మరియు శక్తిని నింపుతుంది.

నెమ్మదిగా మీరు శక్తి స్థాయిల పెరుగుదలను గుర్తిస్తారు మరియు మిమ్మల్ని మీరు మరింత చురుకుగా ఉంటుంది. కానీ మీరు తప్పక గురించుకోవల్సిన విషయం, ఈ సూప్ డైట్ తో పాటు, 30 నిముషాల వ్యాయామం తప్పనిసరి. ఒక కప్పు సూప్ లో పవర్ ప్యాక్ న్యూట్రీషియన్లు, ప్రోటీన్లు పొందుతారు. దాంతో వ్యాయామానికి తగిన శక్తి పూర్తిగా పొందుతారు. ఈ రెండింటి ఫలితంగా బరువు తగ్గడంలో మంచి రెట్టింపు ఫలితాలను చూస్తారు.

## మీకు తెలుసా? వెల్లుల్లి తినడం ద్వారా కూడా బరువు తగ్గించుకోవచ్చట!

**నాలుకకు రుచిగా ఉండటం వల్ల మనకి లభించిన ప్రతి ఆహారాన్ని మనం తింటాము. అదేవిధంగా, మనం తినే అనారోగ్యకరమైన ఆహారాల వల్ల శరీరంలో ఊబకాయం అభివృద్ధి చెందుతుంది. బొజ్జ వస్తుంది. ఫలితంగా, ఇది అనేక రకాల ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది. అటువంటి సందర్భంలో, ఆరోగ్యకరమైన బరువును నిర్వహించడానికి ఊబకాయం తగ్గించుకోవడం, బొజ్జ కరిగించడం చాలా అవసరం. ఊబకాయం తగ్గించుకోవడాని, బొజ్జ కరిగించుకోవడానికి చాలా మార్గాలున్నాయి. ఊబయాకం తగ్గించుకోవడానికి మరియు బొజ్జ కరిగించుకోడానికి అనేక వ్యాయామాలు, తరగతులు, శిబిరాలు మరియు మందులు అందుబాటులో ఉన్నాయి.**

ఊబకాయం, బొజ్జ అనేది మనకు పెద్ద తలనొప్పి. అయితే అదే ఊబకాయం , బొజ్జ కరిగించుకోవడానికి కొంతమంది డబ్బును కోల్పోయేలా చేస్తుంది. జిమ్మలకు, ఇతర డైట్లకంటూ ఎంతో డబ్బు ఖర్చు చేస్తుంటారు. సరైన ఆహారం మరియు వ్యాయామంతో ఊబకాయంతో పాటు పొట్టను కూడా కరిగించుకోవచ్చు. దీనికి ఎటువంటి అడ్డదారులు లేవు. డైటింగ్ అంటే మిమ్మల్ని మీరు ఆరోగ్యంగా ఉంచుకోవడం మరియు ఆరోగ్యంగా ఉండటానికి వ్యాయామం చేయడం. నిద్రలేచిన వెంటనే వేడినీరు తాగడం, పచ్చి కూరగాయలు తినడం. అలాంటి ఆహారం వేగంగా బరువు తగ్గడానికి మీకు సహాయపడుతుంది. శరీరంలో ఊబకాయాన్ని కరిగించడానికి అడ్డదారులు తొక్కకుండా. అయితే కొన్ని వంటింటి చిట్కాలును సరిగ్గా ఉపయోగించినట్లయితే ప్రభావవంతంగా పనిచేస్తాయి. బరువు తగ్గడానికి మీకు సహాయపడే కొన్ని ఇంటి నివారణలు ఇక్కడ ఉన్నాయి. అవేంటో చూద్దాం. వెల్లుల్లి మీరు ఏ రకమైన వంటింటి చిట్కాలను ఉపయోగించాలని చూస్తున్నారో అలాంటి వాటిలో వెల్లల్లి ఒకటి. మనం ప్రతి రోజూ తినే ప్రతి ఆహారంలోనూ దాదాపు వెల్లుల్లి తరచుగా వాడుతుంటాము. ఇది కొంచెం ఘాటైన వాసన కలిగి ఉంటుంది. కానీ ఇందులో చాలా ఔషధ లక్షణాలను కలిగి ఉన్నాయి. వెల్లుల్లిలో విటమిన్ బి 6, విటమిన్ సి, ఫైబర్, మెగ్నీషియం, కాల్షియం, ప్రోటీన్ మరియు చక్కెర ఉన్నాయి. ఇది రోగనిరోధక శక్తిని పెంచుతుంది మరియు గుండె జబ్బులను నివారిస్తుంది మరియు రక్త నాళాలను సడలించి రక్తం సరిగా ప్రసరించేట్లు చేస్తుంది. బరువు తగ్గడానికి వెల్లుల్లిని ఎలా ఉపయోగించాలో ఇక్కడ మనం తెలుసుకుందాం. వెల్లుల్లిలో అనేక రకాల ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి అవును, వెల్లుల్లిల్లో అనేక రకాల ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని మనకు ఇప్పటికే తెలుసు. మీరు బరువు తగ్గడానికి ప్రయత్నిస్తుంటే వెల్లుల్లిని ఉపయోగించవచ్చని వివిధ అధ్యయనాలు పేర్కొన్నాయి. మనం వెల్లుల్లి ఎలా తినాలో చాలా ప్రాముఖ్యత ఉంది. వెల్లుల్లిని మనం ఏవిధంగా తీసుకుంటామో దాన్ని బట్టి ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చు. వెల్లుల్లి శక్తి స్థాయిలను పెంచుతుంది మరియు కేలరీలను బర్న్ చేస్తుంది. వెల్లుల్లిలో అల్లిసన్ అనే ఎంజైమ్ ఉంటుంది. ఇది అల్లిన్ ను అల్లిసిన్‌గా మార్చుతుంది. అధ్యన ప్రకారం వెల్లుల్లిని 45 నిమిషాలు ఓవెన్ లో వెల్లుల్లి తినవచ్చని, తద్వారా దానిలోని ఆరోగ్యఅంశాలు పోవు మరియు ఆరోగ్య ప్రయోజనాలు పొందుతవచ్చని అధ్యయనాలు చెబుతున్నాయి. వెల్లుల్లిని చూర్ణం చేసి పది నిమిషాలు వదిలి ఆపై ఒక డిష్‌లో తినాలని చెబుతారు. ఇలా తినడం వల్ల ఎక్కువ ఆరోగ్య లాభాలను పొందుతారని పేర్కొనబడినది. బరువు తగ్గడానికి వెల్లుల్లిని ఎలా ఉపయోగించాలో ఇప్పుడు తెలుసుకుందాం. వెల్లుల్లి మరియు తేనె తేనె మరియు పచ్చి వెల్లుల్లి కలయిక బరువు తగ్గడానికి చాలా ప్రభావవంతంగా పనిచేస్తుంది. ఈ మిశ్రమాన్ని తయారు చేయడం చాలా సులభం. 2-3 వెల్లుల్లి పొట్టు తీసి తేనెతో కలపండి. కొద్దిసేపు అలాగే ఉండనివ్వండి, తరువాత పరగడుపుతో తినండి. తాజా తేనె వాడటం మంచిది. ఎందుకంటే ఇందులో సహజ చక్కెర ఉంటుంది. ఇది ప్రాసెస్ చేయబడదు మరియు పాశ్చరైజ్ చేయబడదు.

వెల్లుల్లి మరియు నిమ్మరసం వెల్లుల్లి నిమ్మరసంతో కలిపి తినవచ్చు. ఒక కప్పు వేడి నీటిలో కొద్దిగా నిమ్మరసం పిండుకోవాలి మరియు అందులోనే ఒక వెల్లుల్లిని కచపచ దంచి ఆ నీటిలో జోడించండి. నిపుణుల అభిప్రాయం ప్రకారం, నిమ్మరసం మరియు వెల్లుల్లి మీ బరువు తగ్గడానికి సహాయపడతాయి. పరగడపుతో తీసుకునే వెల్లుల్లి చాలా ప్రభావంతంగా పనిచేస్తుంది వెల్లుల్లిని గోరువెచ్చని నీటితో కలపి పరకడుపు తాగితే ప్రభావంతమైన ఫలితాలను పొందుతారు. బరువు తగ్గడానికి వెల్లుల్లి వల్ల ఇది అతి పెద్ద ప్రయోజనం. ఉడికించిన వెల్లుల్లి కంటే పచ్చి వెల్లుల్లి చాలా ప్రభావవంతంగా పనిచేస్తుంది. బరువు తగ్గడానికి ఇది కీలకం. 2-3 వెల్లుల్లిని కచపచ దంచి పది నిముషాల పాటు అలాగే ఉంచి, ఆపై నీటిలో వేసి త్రాగాలి. బరువు తగ్గడానికి మీరు వెల్లుల్లిని ఉపయోగించే ముందు డైటీషియన్ లేదా న్యూట్రిషనిస్ట్ నుండి సలహా పొందండి. వెల్లుల్లిని అతిగా తినడం మానుకోండి.



# పిల్లల కోసం సరికొత్త అక్షర లోకాన్ని సృష్టించిన శ్రీవిద్య






'పిల్లల కోసం సరికొత్త అక్షర లోకాన్ని సృష్టించారామె. ఆకర్షణీయమైన రంగులు, అందమైన బొమ్మలతో పిల్లల మనసులు దోచేలా, కంటికి ఇంపుగా అక్షరాలను అలంకరించి చిన్నారుల ముందుకు తెచ్చారు. రామాయణం, భారతం వంటి ఇతిహాసాలను.. దసరా, దీపావళి, సంక్రాంతి తదితర పండుగలను ఇతివృత్తాలుగా తీసుకుని ముచ్చటైన పుస్తకాలను ముద్రిస్తున్నా

'పిల్లల కోసం సరికొత్త అక్షర లోకాన్ని సృష్టించారామె. ఆకర్షణీయమైన రంగులు, అందమైన బొమ్మలతో పిల్లల మనసులు దోచేలా, కంటికి ఇంపుగా అక్షరాలను అలంకరించి చిన్నారుల ముందుకు తెచ్చారు. రామాయణం, భారతం వంటి ఇతిహాసాలను.. దసరా, దీపావళి, సంక్రాంతి తదితర పండుగలను ఇతివృత్తాలుగా తీసుకుని ముచ్చటైన పుస్తకాలను ముద్రిస్తున్నారు చందమామ కథలను కార్టూన్ నెట్‌వర్క్‌లు మింగేశాయి. బాలమిత్ర పుస్తకాలకు హోమ్‌వర్క్‌లు శత్రువుగా మారాయి. దీంతో పిల్లల కథలు కనుమరుగు అయిపోయాయి. మొత్తంగా బాల సాహిత్యం అటకెక్కింది. ఆ కమ్మని జ్ఞాపకాలకు ' పేరుతో మళ్లీ ప్రాణం పోస్తున్నారు శ్రీవిద్య. ఈమె రూపొందించిన తొలి తెలుగు పర్సనలైజ్డ్ బొమ్మల కథల పుస్తకాలు పిల్లలను నవ్విస్తాయి. ఏడ్పిస్తాయి. ఆలోచింపజేస్తాయి. ప్రస్తుతం మార్కెట్‌లో ఉన్న పుస్తకాలకు ఎపిక్ బుక్స్ పూర్తిగా భిన్నమనీ, ఫోన్ అలవాటు నుంచి పిల్లల దృష్టిని మళ్లించేందుకు ఇవి ఎంతగానో దోహదపడతాయని శ్రీవిద్య గర్వంగా చెబుతున్నారు.

**విదేశాల నుంచి తిరిగొచ్చి..**

ముళ్లపూడి శ్రీవిద్య స్వస్థలం భద్రాచలం. చాలా సంవత్సరాల క్రితమే వీరి కుటుంబం హైదరాబాద్‌లో స్థిరపడింది. పెండ్లి తర్వాత భర్త వాసుతో అమెరికా వెళ్లారు. ఎనిమిదేండ్లు అక్కడే ఉన్నారు. వీరికి ఇద్దరు పిల్లలు. ప్రస్తుతం గచ్చిబౌలిలో ఉంటున్నారు. తన పిల్లలకు మంచిమంచి కథలు చెబుదామని పుస్తకాల కోసం ఎన్నోచోట్ల వెతికారు శ్రీవిద్య. కానీ, ఎక్కడా నాణ్యమైన బాల సాహిత్యం దొరకలేదు. దీంతో, చాలా నిరాశగా అనిపించింది. పిల్లల కోసం తానే మంచి కథల పుస్తకాలను అందుబాటులోకి తెస్తే ఎలా ఉంటుందనే ఆలోచన వచ్చింది. అక్కడితో ఆగిపోకుండా.. 'హనుమంతునితో సాహసయాత్ర-ఒక దీపావళి కథ' పేరుతో తొలి తెలుగు పర్సనలైజ్డ్ బొమ్మల కథల పుస్తకాన్ని తెచ్చారు. పుస్తకాన్ని ఆర్డర్ చేసిన చిన్నారినే ముఖ్యపాత్రగా తీసుకుని కథ నడిపిస్తారు. దీంతో హనుమంతునితో సాహసయాత్ర చేసినట్టు, రాముడికి యుద్ధంలో సహాయపడినట్టు, రావణుడి మీద గెలిచినట్టు.. కలల లోకంలో విహరించిన అనుభూతిని కలిగిస్తారు. దీంతో పిల్లలు ఆనందపడిపోతారు. మళ్లీ మళ్లీ చదువుతారు. నేస్తాలతోనూ చదివిస్తారు. అలా పుస్తకాలతో స్నేహం ఏర్పడుతుంది. అదే అనుబంధంగా మారుతుంది.

**ఆకర్షించే రంగుల్లో**

పిల్లల కోసం కథలు రాయడం ఒక ఎత్తయితే, ఆ కథలకు బొమ్మలు గీయడం మరో ఎత్తు. అందులోనూ ఆ బొమ్మలు చిన్నారులను ఆకర్షించేలా రకరకాల రంగుల్లో ఉండాలి. పెద్దగా కనిపించాలి. భాష విషయానికొస్తే.. ప్రాస అదనపు ఆకర్షణ అవుతుంది. 'మా ఇద్దరు పాపలకు కథలు చెప్పేటప్పుడు ఎలా చెబితే బాగా అర్థమవుతుంది? భాష ఎలా ఉండాలి? అనే కోణంలో చాలా అధ్యయనం చేశాను' అంటారు శ్రీవిద్య. చాలా కథలకు శ్రీవిద్య భర్త వాసు కథా కథనాలను అందించారు. బొమ్మలు వేసే బాధ్యత మాత్రం ఆమే తీసుకున్నారు. పిల్లల ఆలోచనా విధానాన్ని అర్థం చేసుకుని.. అందుకు తగ్గట్టుగా, మనసుకు హత్తుకునేలా బొమ్మలు గీయడానికి చాలా శ్రమపడాల్సి వచ్చిందంటారు శ్రీవిద్య. తాను బీటెక్ చదివి ఉండటం, అందులోనూ సాఫ్ట్‌వేర్ రంగం గురించి తెలిసి ఉండటం వల్ల.. ఆ సాంకేతిక పరిజ్ఞానం కంప్యూటర్‌లో బొమ్మలు గీసేందుకు దోహదపడిందని వివరిస్తారామె.

**విదేశాల నుంచీ ఆర్డర్లు..**

పిల్లలతోపాటు వారి తల్లిదండ్రుల నుంచీ ఎపిక్ బుక్స్ తొలి ప్రచురణ పట్ల సానుకూల స్పందన వచ్చింది. దీంతో మరో ఐదు పుస్తకాలను అందుబాటులోకి తెచ్చారు శ్రీవిద్య. భారతీయ సంస్కృతీ సంప్రదాయాలతోపాటు దీపావళి, సంక్రాంతి పండుగల విశేషాలతో పుస్తకాలను ముస్తాబు చేశారు. ఈ రచనలను ప్రవాసులు మరింత ఇష్టపడుతున్నారు. అమెరికా, యూరప్, ఆస్ట్రేలియాల నుంచి ఆర్డర్లు ఎక్కువగా ఉంటున్నాయి. ఆర్డర్ అందిన వారం రోజుల్లోనే చేరేలా ఏర్పాట్లు చేస్తున్నారు. అల్లు అర్జున్, సోనూసూద్, స్వప్నాదత్ కోరికోరి ఎపిక్ బుక్స్ తెప్పించుకున్నారని ఆనందంగా చెప్పారు శ్రీవిద్య. త్వరలోనే హిందీ, బెంగాలీ, తమిళ, మలయాళ, కన్నడ భాషల్లోనూ వీటిని అందుబాటులోకి తేవాలన్నది ఆమె ఆలోచన.

# పెద్ద అందగత్తెలకు..







ఇప్పుడంతా యమా స్పీడు.. ఇంటర్నెట్ అయినా ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ అయినా. అన్నీ కాస్త ఓవరే. సినిమా డైలాగుల నుంచి సిల్లీ పంచుల దాకా అన్నిట్లోనూ రాజ్యమేలుతున్నది అతే. ఉయ్ వాంట్ దట్ అతి... అన్నది నేటి యూత్ మాట.

**పెద్ద అందగత్తెలకు..**

ఇప్పుడంతా యమా స్పీడు.. ఇంటర్నెట్ అయినా ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ అయినా. అన్నీ కాస్త ఓవరే. సినిమా డైలాగుల నుంచి సిల్లీ పంచుల దాకా అన్నిట్లోనూ రాజ్యమేలుతున్నది అతే. ఉయ్ వాంట్ దట్ అతి అన్నది నేటి యూత్ మాట. నగల్లోనూ అదే దారి. ఓవర్‌సైజ్డ్ లాకెట్ ఇప్పుడు ఆభరణాల అడ్డాలో కొత్తకొమ్మ. నగ ఏదైనా లాకెట్ మరీ పెద్దగా ఉండటమే వీటి ప్రత్యేకత.

అతివ అలంకారంలో అగ్రతాంబూలం ఆభరణాలదే. అందుకే అందులో ఎన్నో రకాలు, ఎన్నెన్నో డిజైన్లు. కాసులపేరు నుంచి కాలిమెట్టెల దాకా, వడ్డాణం నుంచి వేలి ఉంగరం దాకా ఎప్పటికప్పుడు కొత్తకొత్తగా ముస్తాబవుతుంటాయి. కాబట్టి డిజైనర్లు ఏ కొత్త ప్రయోగాన్నయినా ముందుగా నగలపైనే చేస్తారు. అందులోనూ మరీ ముఖ్యంగా కలకంఠి కంఠాన్ని అలంకరించే కంఠాభరణాలలో లెక్కకు మిక్కిలి వైవిధ్యాలు సృష్టిస్తుంటారు. సన్నటి గొలుసు నుంచి రాణీ హారాల దాకా ఎన్నెన్నో చిత్రాలు చెక్కుతుంటారు. ఇక, ఇప్పుడు ఇందులోనే భారీ లాకెట్లను ప్రయోగానికి ఎన్నుకున్నారు. గగనతలాన రాకెట్లలాగే ఇది కూడా మార్కెట్‌లో రివ్వున ఎగసింది. అతివ మదిలో మెరిసింది. ఇంకేం, సాదా బంగారు నగల నుంచి రాళ్ల గొలుసుల దాకా అన్నిటా ఓవర్ సైజ్డ్ లాకెట్లు కళ్లనిండుగా కనిపిస్తున్నాయి. చూడగానే కొంత ప్రత్యేకంగా, మరింత చిత్రంగా దర్శనమిస్తున్నాయి. ముఖ్యంగా టెంపుల్ జువెలరీలో ఇవి ఎక్కువగా తయారవుతున్నాయి. ఏ వేడుకలోనో వీటిని చూసిన దగ్గరివారు, కాస్త ఓవర్ అయిందేమో% అని అన్నా, ఉయ్ వాంట్ దట్ అతి%ళా% అనేస్తున్నారు అతివలు.

# ఒకే ఒక..ఆశ





'ఎత్తు పల్లాల మధ్య సాగిపోయే జీవిత ప్రయాణంలో పైకి రావడం గొప్ప కాదు. కానీ.. బతుకు శాపగ్రస్తమై, సమాజం నుంచి వివక్ష ఎదురైన పరిస్థితుల్లోనూ పట్టుదలతో ఉన్నత స్థితికి చేరుకోవడం గొప్ప. ట్రాన్స్‌జెండర్ ఆషాడం ఆశ జీవితమే ఇందుకు ఉదాహరణ. ఒకప్పుడు యాచన చేస్తూ బతికిన తను సమాజంలో గౌరవప్రదంగా జీవించాలని తీర్మానించుకున్నారు. ఆ సంకల్పానికి తెలంగాణ ప్రభుత్వం బాసటగా నిలిచింది. ఆ మార్పు యాత్ర ఆశ మాటల్లోనే..

%కరీంనగర్ జిల్లా సుల్తానాబాద్ మా సొంతూరు. రాజ్యాంగం ప్రసాదించిన సమానత్వ హక్కు ట్రాన్స్ జెండర్స్‌కూ వర్తిస్తుంది. కానీ, చాలామందికి మేమంటే చులకన. ఇలాంటి పరిస్థితే నాకూ ఎదురైంది. అమ్మానాన్నలకు మేం నలుగురం. నేను ట్రాన్స్‌జెండర్ అని తెలిశాక బంధువులు చిన్నచూపు చూడటం మొదలుపెట్టారు. అమ్మ, నాన్న, అక్క, సోదరులు మాత్రం నాతో మామూలుగానే ఉండేవారు. నావల్ల ఎవరికీ ఇబ్బంది కావొద్దనే ఇంటికి దూరంగా బతుకుతున్నా. ముంబై, ఢిల్లీ వంటి ప్రాంతాల్లో కొంతకాలం భిక్షాటన చేశాను. ఆ అడుక్కున్న డబ్బులోంచే కొందరికి వాటా ఇవ్వాల్సి వచ్చేది. పోలీసులతోనూ ఇబ్బందులు ఎదురయ్యేవి. డిగ్రీ చదివిన నేను ఇంత దుర్భర జీవితం గడపాలా? అనే ప్రశ్న నన్ను ఉక్కిరి బిక్కిరి చేసేది. దీంతో ఓ బలమైన నిర్ణయానికొచ్చాను. గౌరవప్రదంగా జీవించాలని నిర్ణయించుకున్నాను.

**గ్రాఫిక్ డిజైనింగ్ నేర్చుకున్నా..**

గ్రాఫిక్ డిజైనింగ్‌లో మంచి ఉపాధి అవకాశాలు ఉన్నాయని ఎవరో చెప్పారు. కానీ, మిగతావాళ్ల మధ్య నేను ఇమడగలనా? అనే భయం వెంటాడేది. అయినా, మొండి పట్టుదలతో కరీంనగర్‌లోని ఆరెంజ్ ఇన్‌స్టిట్యూట్ నిర్వాహకులు రవీందర్ సార్‌ను సంప్రదించాను. నా నిర్ణయాన్ని ఆయన ప్రోత్సహించారు. విజయవంతంగా కోర్సు పూర్తి చేశాను. ఇంట్లో నుంచే జాబ్ వర్క్ మొదలుపెట్టాను. ఫొటోగ్రఫీలోనూ ప్రావీణ్యం సాధించాను. ఆరునెలల క్రితం సొంతంగా ఫొటో స్టూడియో ఏర్పాటు చేసుకున్నాను. నా నేపథ్యం కారణంగా పెద్దగా ఆర్డర్స్ వచ్చేవి కావు. దీంతో ఆర్థికంగా ఇబ్బంది అయ్యింది. ప్రస్తుతం, 'ఇన్ఫో' అనే కమ్యూనిటీ బేస్డ్ ఆర్గనైజేషన్‌లో ట్రెజరర్‌గా పనిచేస్తున్నాను. ఎల్జీబీటీ కమ్యూనిటీకి మా ఆర్గనైజేషన్ తరఫున సహకారం అందిస్తున్నా. గతంలో ఓ ఎన్జీవోలో పని చేశాను. కరోనాలో చాలామంది ట్రాన్స్‌జెండర్స్‌కు దగ్గరుండి మరీ వ్యాక్సిన్స్ ఇప్పించాను. గత ఏడాది జరిగిన ట్రాన్స్‌జెండర్స్ మేళాలో తెలంగాణ ప్రభుత్వం నన్ను 'ఉత్తమ ట్రాన్స్ జెండర్'గా ఎంపిక చేసింది.

**కొత్త మలుపు..**

ఓసారి మా 'ఇన్ఫో' సంస్థ కార్యక్రమానికి కరీంనగర్ అడిషనల్ కలెక్టర్ గరిమా అగర్వాల్ ముఖ్య అతిథిగా వచ్చారు. నేను డిజైన్ చేసిన బ్రోచర్ చూసి ఆశ్చర్యపోయారు. ఫొటో స్టూడియో నిర్వహణలో నా ఆర్థిక ఇబ్బందులను గ్రహించి.. సఖి సెంటర్‌ను సంప్రదించాలని సూచించారు. అక్కడి నుంచి మెప్మా (మిషన్ ఫర్ ఎలిమినేషన్ ఆఫ్ పావర్టీ ఇన్ మున్సిపల్ ఏరియాస్)కు వెళ్లాను. వాళ్లే నన్ను 'వీ హబ్'కు పరిచయం చేశారు. 'వీ హబ్' అధికారులు నాకు రాయితీ మీద రుణం ఇప్పించేందుకు ఎంతో శ్రమించారు. ప్రధానమంత్రి ఉపాధి కల్పన కార్యక్రమం కింద రుణం మంజూరు చేయించడానికి.. రిజిస్ట్రేషన్, ట్రేడ్ లైసెన్స్, బ్యాంక్ అకౌంట్ వంటివన్నీ దగ్గరుండి చూసుకున్నారు.

సర్టిఫికెట్స్‌లో నా జెండర్ 'మేల్' అని ఉంటుంది. ఆధార్, గుర్తింపు కార్డుల్లో మాత్రం వేరుగా ఉండటంతో నా దరఖాస్తు తిరస్కరించారు. మళ్లీ గరిమా అగర్వాల్ మేడం చొరవ తీసుకుని.. బ్యాంక్ వారికి లేఖ రాశారు. ఇటీవలే రూ.5 లక్షల సబ్సిడీ రుణం మంజూరైంది.

ఫొటో స్టూడియోకు కావాల్సిన సౌకర్యాలన్నీ సమకూర్చుకున్నా. తెలంగాణ ప్రభుత్వం ట్రాన్స్‌జెండర్లకు గుర్తింపు కార్డులు ఇచ్చి సమాజంలో సముచిత స్థానం కల్పించింది. చాలా సంతోషకరమైన విషయం ఇది. చివరగా ఒక్క మాట.. మన దేశంలో పురుషులతో సమానంగా మహిళలను గౌరవిస్తారు. కానీ.. మమ్మల్ని మాత్రం చిన్నచూపు చూస్తారు. ట్రాన్స్‌జెండర్లు అంటే భిక్షాటన, సెక్స్ వర్కర్స్ అనే భావన ఉంది. చేయూతనిస్తే గౌరవంగా బతికేందుకు మాలో చాలామంది సిద్ధంగా ఉన్నారు. ఈ దిశగా సమాజం చొరవ చూపాలి.

# దప్పు కళామతల్లులు!



ఈ అమ్మలు.. ఆదితాళం అంతరించిపోకుండా నడుంబిగించారు.అనాది వాయిద్య కళకు ప్రాణం పోసేందుకు గజ్జెకట్టి చిర్రె, చిటికెనతో బరిలోకి దూకారు. 'ఝూం తక్ నకనఖ్.. ఝూం తక్ నకనఖ్.., ధన్నాక్ మిన్నాక్.. ధన్నాక్ మిన్నాక్, తరిగిడ తరిగిడ.. తరిగిడితా' అంటూదప్పు వరుసలపై పట్టు సాధించారు. 'జజ్జనకరి జనారె..' శబ్దాలకు లయబద్ధంగా చిందులేస్తున్నారు. అది అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుక.. ఆ రోజు రాజ్‌భవన్ దేదీప్యమానంగా వెలుగుతున్నది. చుట్టూ వందలమంది.. వేదిక పక్కనే అతిథులు. వివిధ రంగాల్లో నిష్ణాతులైన మహిళలు. ఆ పక్కనే గరిడేపల్లి మండలానికి చెందిన మహిళా దప్పు బృందం. వ్యాఖ్యాతల నుంచి పిలుపు వచ్చిన వెంటనే.. వేదికమీదికి దూసుకెళ్లారు. వారు కొట్టే దప్పు దరువు.. గజ్జెకట్టి ఆడే చిందు, ఒళ్లు గగుర్పొడిచే విన్యాసాలు చూసి కరతాళ ధ్వనులు మారుమోగుతున్నాయి. కాలిపాదాలు లయబద్ధంగా చప్పుడు చేస్తున్నాయి. ఆ ప్రశంసలకు ఆ కళామతల్లుల కండ్ల వెంట ఆనంద బాష్పాలు. కారణం.. 'మొగుళ్లను, పిల్లలను వదిలేసి ఈ దప్పులేంది? ఈ తిరుగుడేంది? ఆ గెంతుడేంది?', 'నువ్ కులంకాని కులంల జేరి, అట్ల దప్పు కొడుతుంటే మనోళ్లు మస్తు బాధవడుతుర్రు', 'చెక్క బజన్లు పోయినయ్.. కోలాటాలు పోయినయ్.. ఇప్పుడు దప్పుకొచ్చిందా యవ్వారం'.. ఇలాంటి ఎన్నో సూటిపోటి మాటలతో చిల్లులు పడిన గుండెలకు ఆ చప్పట్లు ఊరటనిచ్చాయి. ఆ రోజు సామాజిక మాధ్యమాలు, న్యూస్ చానెళ్ల ద్వారా ఆ కార్యక్రమాన్ని వీక్షించిన గరిడేపల్లి చుట్టుపక్కల గ్రామాల మగవారి నోళ్లు దెబ్బకు మూత పడ్డాయి. 'శెభాశ్ మనూరి పేరు నిలబెట్టారు.. దప్పు కళకు కొత్త ఊపిరులిచ్చారు' అంటూ గేలి చేసిన నోళ్లే పొగుడుతుంటే ఆ కళామతల్లులు సంబురంతో పొంగిపోయారు. అదో జీవితకాల జ్ఞాపకం.

**వాద్యకళ సారథులుగా..**

వీళ్లంతా పొలం పనులు చేసుకుంటూ.. రేల పాటలు పాడుకునే సాధారణ మహిళలు. ఒకప్పుడు గరిడేపల్లి మండలంలో దప్పు కళ ఓ వెలుగు వెలిగింది. పుట్టుక నుంచి చావు వరకు ఏది జరిగినా దప్పు దరువు వినిపించాల్సిందే. అలాంటిది తోలు దప్పులు అంతరించినయ్. దప్పులు కొట్టేవారే కరువయ్యారు. నాడు వందల సంఖ్యలో ఉన్న దప్పు కళాకారులు నేడు పదుల సంఖ్యలోకి వచ్చారు. పొలం పనుల సమయంలో అంతరించిపోతున్న ఈ కళ గురించి చర్చించేవాళ్లు.

సేద్యం పనులకు ముఠాలు కట్టినవారే.. దప్పు కళను బతికించుకునేందుకు కూడా బృందాలుగా ఏర్పడే ఆలోచన చేశారు. ఉన్న ఊరి నుంచి పొరు గూరికి పొలం పనులకు వెళ్లినప్పుడు కూడా ఇదే చర్చ. ఆ చర్చల్లో భాగమైన పొరుగూరి స్త్రీలు కూడా దప్పు బృందాలుగా ఏర్పడాలని నిర్ణయించారు. దప్పు నేర్పే గురువుల కోసం వెతుకుతున్న క్రమంలో గరిడేపల్లి మండలం అప్పన్నపేట గ్రామానికి చెందిన సతీశ్ తారసపడ్డారు. అంతరించిపోతున్న కళను బతికించు కోవాలని తపిస్తున్న సతీశ్‌కు.. నిండైన ఉత్సాహంతో ఉన్న మహిళల నుంచి పిలుపురావడంతో ఉచితంగానే దప్పు కళ నేర్పేందుకు ఒప్పుకొన్నారు.

ఉదయం కూలి.. రాత్రి విద్య ఈ మహిళలంతా ఉదయం కూలిపనులకు వెళ్లి.. రాత్రిపూట దప్పు నేర్చుకునేవారు. పీటలు, చెక్కలపై మొదలైన ప్రస్థానం.. నేడు రాజ్‌భవన్, రవీంద్రభారతి వేదికలపై ప్రదర్శించే స్థాయికి చేరింది. తమ భర్తల సహకారంతో విద్య నేర్పే గురువుకు వంతులవారీగా భోజనం ఏర్పాట్లు చేసేవారు. చెమ టోడ్చిన కష్టం నుంచి మిగిలిన సొమ్మును గురుదక్షిణగా ఇచ్చేవారు. ఒక ఊరితో మొదలైన ఈ దప్పు కళ ప్రస్థానం.. క్రమంగా చుట్టుపక్కల గ్రామాలకూ పాకింది. కులాలకు అతీతంగా మహిళలు దప్పు కళను నేర్చుకునేందుకు ముందుకొచ్చారు. ఒక్కో గ్రామం నుంచి సుమారు 20 మంది వరకు మహిళలు దప్పు విద్యను నేర్చుకున్నారు. రాత్రి నేర్చుకున్న విద్యను.. వరుసలను ఉదయం పనుల్లో వల్లెవేసేవారు. క్యారేజీలపై దరువులు ప్రాక్టీస్ చేసేవారు.

**8 గ్రామాల నుంచి..**

దప్పు కళను ఇప్పటివరకు పురుషులే అభ్యసించారు. అయితే, అంతరించిపోతున్న కళను బతికించుకునేందుకు, దేశవ్యాప్తంగా ప్రచారం కల్పించేందుకు దప్పు గురువు సతీశ్ తొలి సారిగా పురుషులకు దీటుగా మహిళా దప్పు బృందాన్ని తయారుచేశారు. వీరిలో కోలాటాలు నేర్చుకునే మహిళలు సైతం, కుల మతాలకు అతీతంగా జతకలవడంతో అనతి కాలంలోనే గరిడేపల్లి మండలంలోని ఎనిమిది గ్రామాల నుంచి సుమారు 200 మంది మహిళా దప్పు వాయిద్యకారులు సిద్ధమయ్యారు. ప్రత్యేక బృందంగానూ ఏర్పడ్డారు.

హైదరాబాద్‌లోని ప్రముఖ దప్పు ఆర్టిస్టు అందె భాస్కర్ వీరికి ప్రోత్సాహం అందిస్తుండటంతో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా ప్రదర్శనలు ఇస్తున్నారు. తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ డైరెక్టర్ మామిడి హరికృష్ణ.. రవీంద్రభారతిలో జరిగే కార్యక్రమాలకు ప్రత్యేకంగా ఆహ్వానించి ప్రోత్సహిస్తున్నారు. ఆ గౌరవానికి, గుర్తింపునకు మురిసిపోయి.. స్వయంగా భర్తలే డబ్బులిచ్చి ప్రోగ్రాములకు పంపుతున్న సంఘటనలూ ఉన్నాయి. సమయానికి తిన్నా.. తినకపోయినా కళను బతికించాలనే ఆశయం నరనరాన కనిపిస్తున్నదా నారీమణులలో! ఆ తపనే దప్పు కళకు పట్టం కట్టేలా చేసింది.

**సాంస్కృతిక సారథి ద్వారా గుర్తిస్తే మేలు**

సమాచారానికి, సంబురానికి ప్రతీక దప్పు. దరువు చెవినపడితే.. కాళ్లు తాళం వేస్తాయి. అప్రయత్నంగా ఒళ్లు పరవశిస్తుంది. కొందరికి శిగమొస్తుంది. అంత గొప్పకళ మాకు అబ్బింది. కళను బతికించాలన్న మా పట్టుదలే అందుకు కారణం. మా కంఠంలో ఊపిరున్నంత వరకు దప్పు కళను బతికిస్తాం. మా పిల్లలకు కూడా నేర్పి, బాల దళాలను తయారుచేస్తున్నాం. అయితే, మాకు ప్రభుత్వం తరఫున మరింత ప్రోత్సాహం ఉంటే మంచిగుంటది. సాంస్కృతిక సారథి నుంచి కొలువులిప్పిస్తే ఎంతో మేలు జేసినోళ్లు అవుతరు. మా బిడ్డలకు కూడా ధోకా ఉండదు. సీఎం సారు దృష్టిపెట్టరని ఆశ.

-అమరవరపు సంతోష, పరెడ్డిగూడెం గ్రామం, సూర్యాపేట జిల్లా

దిన పత్రిక తొలి సమయం



# ముంబై మోడల్స్ కన్నా! మాలీవుడ్ భామలదే అప్పర్ హ్యాండ్?







టాలీవుడ్ లో మెంబై మోడల్స్ హవా తగ్గిందా? మోడ్రన్ బ్యూటీలకన్నా నేచురల్ బ్యూటీలకే తెలుగు ఆడియన్స్ పెద్ద పీట వేస్తున్నారా? అంటే అవుననే తెలుస్తోంది. గడిచిన ఐదారాళ్లేగా దిగుమతైన భామల్ని చూస్తే ఎక్కువగా మాలీవుడ్ నుంచే కనిపిస్తున్నారు. ఒకప్పుడు ముంబై నుంచి హీరోయిన్లు ఎక్కువగా కనిపించేవారు. ఏ హీరోయిన్ ని కదిపినా..ముంబై...పునే అని చెప్పుకొచ్చేవారు.ఇప్పుడా పేర్లు పెద్దగా కనిపించడం లేదు. ఎవర్ని కెలికినా కేరళ..కొట్టాయం..త్రివేంద్రం అంటున్నారు. ఇంకా ఈ కోవలో సౌత్ నుంచే అధికంగా హీరోయిన్లు కనిపిస్తున్నారు. వాళ్ల సక్సెస్ రేట్ కూడా బాగుంది.హీరోయిన్లగా ఎక్కువ కాలం కొనసాగుతున్నారు. అందుకు కారణం వాళ్లలో నేచురల్ బ్యూటీతో పాటు... యాక్టింగ్స్ స్కిల్స్ అని చెప్పొచ్చు. నటనలో సహజత్వం.. అందంలో అచ్చ తెలుగు అమ్మాయిని తలపించడం వంటివి ఇక్కడ ప్రేక్షకులకు బాగా కనెక్ట్ అయ్యాయి.కీర్తి సురేష్...నివేధా థామస్.. సంయుక్తా మీనన్.. నిత్యామీనన్.. మాళవిక మోహనన్...మాళవిక నాయర్.. లాంటి భామలు ఇక్కడ సక్సెస్ అయ్యారంటే? కారణం ఆ లక్షణాలే. ఈ భామలతో పాటు ముంబై నుంచి చాలా మంది మోడల్స్ దిగుమతి అయ్యారు. కానీ వాళ్లు ఇలా వచ్చి అలా వెళ్లిపోయారు. నిలదొక్కుకని నిలబడని భామలు అతి కొద్ది మందే. దీంతో టాలీవుడ్ దర్శక-నిర్మాతలు హీరోయిన్ల ఎంపిక విషయంలో మొదటి ఛాయిస్ గా కేరళ భామల్నే చూజ్ చేసుకుంటున్నారు. ఆ తర్వాత బెంగుళూరు..చెన్నై భామల్ని దిగుమతి చేసుకుంటున్నారు. చివరిగా తమ పాత్రకి బోల్డ్ నెస్ అవసరం అనుకుంటే? ముంబై భామల జోలికి వెళ్తున్నారు. ఇక్కడ ఈ అంశం కూడా ప్రధానమైనదే. ముంబై మోడల్స్ తరహాలో సౌత్ భామలు బోల్డ్ అటెంప్ట్ లు చేయరు. ఇంటిమేట సన్నివేశాల్లోనూ నటించారు. అలాంటి వాటికి పర్ఫెక్ట్ జోడీ కావాలంటే ముంబైకి వెళ్లాల్సిందే. ఆ రకంగా ముంబై నుంచి కొంత వరకూ ఫ్లోటింగ్ ఉంటుంది. అయితే అంతిమంగా మెజార్టీ ఛాన్సెస్ మాలీవుడ్ భామలే పొందుతున్నారు అన్నది వాస్తవం.

# అందం కంచెలు మరోసారి తెంపేసిన ప్రగ్యా..!




టాలీవుడ్ హాట్ బ్యూటీల్లో ప్రగ్యా జైశ్వాల్ ఒకరు. ఆమె అందానికి వంక పెట్టే పనే లేదు. అందం మొత్తం పోగేసి నిలువెత్తు శిల్పాన్ని తయారు చేసినట్లుగా ఉంటుంది ఈ భామ. కంచె సినిమాతో తెలుగు తెరకు పరిచయం అయ్యింది. అందులో పద్దతికి ప్రాణం పోసినట్లుగా చీరల్లో మెరిసింది. అందులో ఆమె అందానికి నటనకు అందరూ ఫిదా అయిపోయారు. ఆ తర్వాత నుంచి తనలోని గ్లామర్ యాంగిల్ ని బయటకు తీయడం మొదలుపెట్టింది. అయినప్పటికీ మంచి హిట్లు పడక సైడ్ అయిపోయింది. అలాంటి ఆమెకు బాలయ్య అఖండ మూవీతో మంచి కమ్ బ్యాక్ పడింది. ఆ సినిమాతో ప్రగ్యా ఎంత బాగా నటించింది అనుకున్నారు. సీనియర్ హీరోలకు మంచి ఆప్షన్ అని సంతోషించారు. కానీ ఎందుకో మళ్లీ అవకాశాల విషయంలో ప్రగ్యా వెనక్కి పడిపోయింది. దర్శక నిర్మాతలు పిలిచి అవకాశాలు ఇవ్వకపోతేనేం సోషల్ మీడియాలో మాత్రం చురుకుగా ఉంటుంది. ఎప్పటికప్పుడు తన ఫోటోలను షేర్ చేస్తూ మెస్మరైజ్ చేస్తూ ఉంటుంది. నిజానికి ఎక్స్ పోజింగ్ విషయంలో ఈ బ్యూటీ ఎలాంటి కంచెలు పెట్టుకోదు. బోల్డ్ షో చేయడంలో ఏమాత్రం వెనక్కి తగ్గదు. తాజాగా మరోసారి సోషల్ మీడియాలో రెచ్చిపోయింది. తన నడుము అందాలన్నీ చూపిస్తూ కుర్రకారు చూపు తిప్పుకోనివ్వకుండా చేసింది. అక్కడితో ఆగలేదు. ప్యాంట్ జిప్పు తీసి లోపల ఇన్నర్ వేర్ కూడా చూపించడం విశేషం.అయితే అవి కూడా గ్లామర్ గా ఉన్నాయే గానీ కొంచెం కూడా వల్గర్ గా లేవు. ఆ ఫోటోల్లో ఆమె అందానికి అందరూ ఫిదా అయిపోతున్నారు. ఆ ఫోటోలకు మైండింగ్ మైన్ అనే క్యాప్షన్ కూడా ఇచ్చింది.ఈ ఫోటోలకు కుర్రకారు నుంచి కామెంట్ల వర్షం కురుస్తోంది. హాట్ అంటూ కామెంట్స్ చేస్తున్నారు. మరి ఈ అందం చూసిన తర్వాత అయినా ప్రగ్యా కి మంచి అవకాశాలు రావాలంటూ ఫ్యాన్స్ ఆశపడుతున్నారు. చూడాలి మరి ప్రగ్యా కెరీర్ ఎలా సాగుతుందో.

# యంగ్ హీరోతో కియారా బంచిక్ భం!



కియారా అద్వాణీ బాలీవుడ్ తో పాటు టాలీవుడ్ లోనూ దూసుకుపోతుంది. మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ సరసన 'గేమ్ ఛేంజర్' ఛాన్స్ అమ్మడికి బోలెండత పాపులారిటీని తెచ్చిపెట్టింది. శంకర్ దర్శకత్వం వహిస్తోన్న సినిమా కావడం..రిలీజ్ తర్వాత సక్సెస్ అయితే! అమ్మడి రేంజ్ మారిపోతుందని అంచనాలున్నాయి. వాటితో పనిలేకుండా కొత్త అవకాశాలు వస్తున్నాయి. అటు హిందీలోనూ బిజీగా ఉండటంతో డేట్లు సర్దుబాటు చేయలేక కొన్ని అవకాశాలు వదులుకుంటుంది. ప్రస్తుతం బాలీవుడ్ లో యంగ్ హీరో కార్తీక్ ఆర్యన్ సరసన 'సత్యప్రేమ్ కీ కథ'లో నటిస్తోంది. సమీర్ విద్వాన్ తెరకెక్కిస్తున్నారు. అయితే ఇందులో కియారా మరోసారి హద్దులు చెరిపేసి నటిస్తుందని సమాచారం.ఇప్పటికే రిలీజ్ అయిన పోస్టర్లు ఇద్దరి మధయ బాండింగ్ ని రివీల్ చేస్తున్నాయి. ఇక యంగ్ హీరోతో ఇంటిమే ట్ సన్నివేశాల్లో చేలరేగుతుందిట. బెడ్ రూమ్ సన్నివేశాలు సహా పెదవి ముద్దుల్లో బోర్డర్ దాటేసిందని వినిపిస్తుంది.ఏకంగా ఇంగ్లీష్ భామల్నే తలపించేలా! రొమాంటిక్ సన్నివేశాల్ని రక్తి కట్టిస్తుందిట. ఇలాంటి బోల్డ్ అటెంప్ట్ లలు అమ్మడికి కొత్తేం కాదు. కెరీర్ ఆరంభంలోనే ఓ బోల్డ్ సినిమా చేసింది. అవి హీరోతో ఇంటిమేట్ సీన్స్ కానప్పటికి కొన్ని రకాల ఎమోషన్స్ ని తనపాత్ర ద్వారా చెప్పే ప్రయత్నం చేసింది.దీనిపై అప్పట్లో కొన్ని రకాల విమర్శలు తెరపైకి వచ్చాయి. ఇలాంటి పాత్రలు ఎలా చేస్తారంటూ విమర్శించిన వాళ్లెందరో. మరి ఈసారి ఎలాంటి విమర్శలకు తావిస్తుందో? ఇక కార్తీక్ ఆర్యన్-కియారా సక్సెస్ ఫుల్ జోడీ. భూల్ భులయ్యా-2 తో ఈ జంట భారీ విజయాన్ని ఖాతాలో వేసుకున్న సంగతి తెలిసిందే. తక్కువ బడ్జెట్ లో తెరకెక్కిన సినిమా బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లు తెచ్చిపెట్టింది. ఫ్లాప్ ల్లో ఉన్న బాలీవుడ్ పరిశ్రమ పరువును కాపాడిన చిత్రాల్లో ఒకటిగా నిలిచింది. తాజా సినిమా జూన్ లో ప్రేక్షకుల ముందుకు రానుంది.





# హాట్ డ్రెస్సుతో హీటెక్కిస్తున్న పూజా హెగ్డే..!

టాలీవుడ్ హీరోయిన్లలో టాప్ హీరోయిన్ గా కొనసాగుతున్న పూజా హెగ్డే గురించి అందరికీ తెలిసిందే. తన అందం అభినయంతో అద్భుతమైన అవకాశాలు దక్కించుకుంటున్న ఈ ముద్దుగమ్మ వరుస సినిమాల్లో నటిస్తూ బిజీగా గడుపుతోంది. ఈ మధ్య ఈ ముద్దుగుమ్మకు వరుసగా ఫ్లాప్ లు ఎదురవుతున్న అవేమీ పట్టించుకోకుండా తన పని తాను చేసుకుపోతోంది. తెలుగుతో పాటు తమిళ హిందీ చిత్రాల్లో నటిస్తున్న ఈమె.. ప్రస్తుతం క్రేజీ ప్రాజెక్టుల్లో ఛాన్సులు దక్కించుకుంది. ఇటీవలే పూజా హెగ్డే సల్మాన్ ఖాన్ సరసన నటించిన కిసీ కా భాయ్ కిసీ కా జాన్ చిత్రంలో నటించింది. అయితే ఈ సినిమా భారీ డిజాస్టర్ గా నిలిచింది. ఓ వైపు సినిమాల్లో బిజీగా గడుపుతూనే మరోవైపు సోషల్ మీడియాలోనూ చాలా యాక్టివ్ గా ఉంటున్నారు. తనకు సంబంధించిన పర్సనల్ తో పాటు ప్రొఫెషనల్ లైఫ్ కు సంబంధించిన విషయాలను ఎప్పటికప్పుడు సామాజిక మాధ్యమాల వేధికగా అభిమానలతో పంచుకుంటుంది. తాజాగా ఈ ముద్దుగుమ్మ చేసిన ఇన్ స్టా వేధికగా కొన్ని ఫొటోలను షేర్ చేసింది. అందులో రెడ్ కలర్ డ్రెస్సు వేసుకొని చాలా హాట్ గా కనిపిస్తోంది.

నడుము ఒంపుసొంపులతో పాటు ఎద ఎత్తులను కూడా చూపిస్తోంది.సైడ్ స్లిట్ కట్ లో ఉన్న ఈ డ్రెస్సు లో పూజా అందాలను చూస్తే దిమ్మ తిరిగిపోవాల్సిందే. థైస్ అందాలతో పాటు నడుము అందాలను ఎద అందాలను చూపిస్తోంది. హాట్ హాట్ లుక్స్ ఇస్తూ కుర్రకారు గుండెల్లో హీటు పుట్టిస్తోంది.ఈ ఫొటోలు చూసిన అభిమానులు అంతా పెద్ద ఎత్తున కామెంట్లు చేస్తున్నారు. పూజా ఫ్యాన్స్ లైకులు షేర్లు కామెంట్లతో తెగ రచ్చ చేస్తున్నారు. చాలా హాట్ గా ఉన్నావు క్యూట్ బ్యూటీ అంటూ చెప్పుకొస్తున్నారు.

పూజా ఈ ఫొటోలు షేర్ చేసిన కాసేపట్లోనే నెట్టింట వైరల్ గా మారాయి. నీ అందాన్ని చూసి తట్టుకోవడం చాలా కష్టమని కొంత మంది చెబుతుండగా... ఎంత హాట్ గా ఉన్నావు క్యూట్ బ్యూటీ అంటూ చెప్పుకొస్తున్నారు. ప్రస్తుతం పూజా హెగ్డే సూపర్ స్టార్ మహేష్ బాబు గురూజీ త్రివిక్రమ్ శ్రీనివాస్ కలయికలో రూపొందుతున్న సినిమాలో హీరోయిన్ గా నటిస్తోంది.

TEL TEL RNI NO 12283 VEMULA AYODHYA RAMULU TOLI PODDU PUBLICATIONS AND PRINTERS GRAPHICS H-NO 1-6-155/43/45/4
NANDI NAGAR POST : MANDAL DIST : MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506 101